తెలుగు దినపత్రిక

సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

18-09-2026

శుక్రవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 220

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575

భూముల లెక్కలపై కేసీఆర్

అఫిడవిట్ అస్త్రం

- కేసీఆర్ కుటుంబ భూములపై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు
- 2004 అఫిడవిట్‌లో కేసీఆర్ పేరిట సున్నా ఎకరాలు
- అఫిడవిట్ వివరాలతో కాంగ్రెస్ కొత్త ప్రశ్నలు
- ఉమ్మడి కుటుంబ ఆస్తులేనంటున్న బీఆర్ఎస్ మద్దతుదారులు



2

ఎల్‌నినో ప్రభావం ఉన్నా గణేష్ ఉత్సవాల కోసం

రూ.16.54 కోట్ల ఉచిత విద్యుత్

వినాయక ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలకు పూర్తిగా ఉచిత విద్యుత్ సరఫరా

గత ఏడాదితో పోలిస్తే పెరిగిన మండపాలు, విద్యుత్ వినియోగం

ఎనర్జీ, ఫిక్స్‌డ్ ఛార్జీలు కలిపి రూ.16.54 కోట్ల ప్రభుత్వ వ్యయం



8

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 స్థానం ప్రత్యేకం



- ప్రజాస్వామ్య విలువలు, సుశాసనం, పారదర్శకతకు ఈ రోజు ప్రతీక
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్
- మింట్ కాంపౌండ్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

తెలంగాణ ప్రజల చరిత్రలో సెప్టెంబర్ 17 ఒక అత్యంత ముఖ్యమైన రోజు అని టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఆయన ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ప్రజాస్వామ్య విలువలు, సుశాసనం, పారదర్శకత మరియు ప్రజా కేంద్రీకృత పరిపాలనకు ఈ రోజు ప్రత్యేక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

మిగతా 8వ పేజీలో..

ఇది ప్రజా చైతన్యాన్ని రగిలించిన నేల



- ఎందరో యోధులకు పుట్టినిల్లు తెలంగాణ
- రాచరిక పాలనకు విముక్తి కలిగిన సెప్టెంబర్ 17
- ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం
- ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్ :

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు.. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులందరికీ ఈ చారిత్రక సందర్భంగా ఘనంగా నివాళులు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని, నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు అని పేర్కొన్నారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించిందన్నారు. తెలంగాణ పబ్లిక్ గార్డెన్స్‌లో గురువారం ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో

మిగతా 8వ పేజీలో..



ఎర్రవల్లి భూములపై యాక్షన్‌లోకి రెవెన్యూ టీమ్



2

- మర్కుక్ తహసీల్ కార్యాలయంలో పాత ఫైల్స్ పరిశీలన
- త్వరలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు?

హైదరాబాద్ విమోచనం చరిత్రాత్మక ఘట్టమే



2

- ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్
- సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా విమోచన దినోత్సవం
- ఆకట్టుకున్న కేంద్ర బలగాల కవాతు



2

నిజాం మంచోడైతే తిరుగుబాటు ఎందుకో?



మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి

ఇందిరమ్మ ఇల్లు

- ఉప్పల మల్సూర్ కుటుంబానికి మంజూరు చేసిన సూర్యాపేట కలెక్టర్
- ఉత్తర్వుల ప్రతులు అందజేసిన కలెక్టర్ పవార్

2

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు షెడ్యూల్

- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 2027లో ముగియనున్న పదవీకాలం
- మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాలకు కొత్త జాబితా
- సెప్టెంబరు 28న నోటిఫికేషన్.. నవంబరు 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- నవంబరు 25న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
- డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన





పేదల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక దృష్టి


- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- కబ్జాలోని ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు అందిస్తాం

హైదరాబాద్/కూసుమంచి, సెప్టెంబర్ 17:

ఇళ్ల స్థలాలు కావాలని అనేకమంది పేదలు ప్రభుత్వాన్ని కోరుతున్నారని, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గురువారం

మిగతా 8వ పేజీలో..

వైష్ణవి హత్య కేసు నిందితుడు హరిబాబు దారుణ హత్య



2

- నిజామాబాద్ రాజారాజేంద్ర చౌరస్తా వద్ద నడిరోడ్డుపై దాడి
- కొబ్బరికాయలు కోసే కత్తులతో దాడి చేసిన ముగ్గురు దుండగులు
- సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన హరిబాబు
- వైష్ణవి సోదరుడు సంతోష్ వీడియోలో హత్యకు బాధ్యత ప్రకటించినట్లు సమాచారం
- ప్రతీకార హత్య కోణంలోనూ పోలీసుల దర్యాప్తు



సెప్టెంబరు 17 ముమ్మాటికీ విమోచన దినమే

2

- నిజాంను కీర్తించడం కాంగ్రెస్, బీఆర్ఎస్ కపట నాటకం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

ఓటర్ల నోటీసుల పరిష్కారం మరింత సులభతరం



2

ఎర్రవల్లి భూములపై యాక్షన్‌లోకి రెవెన్యూ టీమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్ :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ భూముల వ్యవహారం రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూములపై నెల రోజుల్లో లెక్కలు తేల్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా అధికారులను ఆదేశించిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు పాత రికార్డులను వెలికితీసి పరిశీలిస్తున్నారు. కలెక్టరేట్ నుంచి ఏడీ సుదర్శన్ మర్కుక్ చేరుకోగా ఆర్డీవో చంద్రకళ కూడా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇదే వ్యవహారంపై త్వరలో కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చే యోచనలో రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఎర్రవల్లి, వెంకటపూర్ పరిధిలోని భూముల వ్యవహారం స్టేట్ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

ఫైల్స్ బయటకు.. సర్వే నంబర్ల పరిశీలన

మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలోని పాత ఫైల్స్‌ను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎర్రవల్లి, వెంకటపూర్, వరదరాజ్‌పూర్ గ్రామాలకు సంబంధించిన సర్వే నంబర్లు, భూముల రికార్డులను పరిశీలిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ప్రభుత్వ భూములు, పట్టా భూములకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. సుమారు 385 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. భూముల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకునేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. గూగుల్ ఎర్త్‌లోని పాత శాటిలైట్ చిత్రాలను పరిశీలిస్తూ వాస్తవాలేంటో బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.



వైష్ణవి హత్య కేసు నిందితుడు హరిబాబు దారుణ హత్య

నిజామాబాద్, సెప్టెంబరు 17, ఆశ్వి అప్డేట్స్:

నిజామాబాద్ నగరంలోని రాజారాజేంద్ర చౌరస్తా వద్ద కోరుట్లకు చెందిన హరిబాబు దారుణ హత్యకు గురయ్యాడు. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కొబ్బరికాయలు కోసే కత్తులతో దాడి చేయడంతో తీవ్ర గాయాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. గత ఏడాది యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో హరిబాబు ప్రధాన నిందితుడిగా ఉండటం, ఇటీవలే బెయిల్‌పై విడుదల కావడంతో ఈ ఘటన కలకలం రేపింది.

ప్రేమ పెళ్లి.. ఎనిమిది నెలలకే భార్య హత్య

జగిత్యాల జిల్లా మాదాపూర్‌కు చెందిన యూట్యూబర్ వైష్ణవిని హరిబాబు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల అభ్యంతరాలను పక్కనబెట్టి అత్తవారింట్లో కాపురం పెట్టినప్పటికీ, ఎనిమిది నెలలకే మనస్పర్థలు తలెత్తాయి. ఈ క్రమంలో వైష్ణవిని హత్య చేసిన కేసులో హరిబాబు అరెస్టై జైలుకు వెళ్లాడు. ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చిన ఆయనపై దాడి జరిగింది.

నడిరోడ్డుపై కత్తులతో దాడి

రాజారాజేంద్ర చౌరస్తా వద్ద హరిబాబును అడ్డుకున్న ముగ్గురు వ్యక్తులు వెంట తెచ్చుకున్న కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర రక్తస్రావంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృత దేహాన్ని పంచనామా నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) మార్చురీకి తరలించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

వైష్ణవి సోదరుడి వీడియోతో కొత్త మలుపు

హరిబాబు హత్య అనంతరం వైష్ణవి సోదరుడు సంతోష్ సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో కలకలం రేపింది. తన చెల్లిని హత్య చేసిన హరిబాబును తానే అంతం చేసినట్లు సంతోష్ వీడియోలో ప్రకటించినట్లు సమాచారం. చెల్లి హత్యకు ప్రతీకారంగానే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఏ ఆడబిడ్డకు ఇలాంటి అన్యాయం జరగకూడదని పేర్కొన్నాడు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోతున్నట్లు తెలిపాడు. వైష్ణవి 2025 సెప్టెంబరు 17న హరిబాబు చేతిలో హత్యకు గురైనట్లు కేసు నమోదైంది. ఏడాది తర్వాత అదే తేదీన హరిబాబు హత్యకు గురికావడం ఈ ఘటనకు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసుల దర్యాప్తులో హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.



మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

సూర్యాపేట, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్:

సూర్యాపేట నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రజా ఉద్యమ నాయకుడు ఉప్పల మల్సూర్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఆయన కుటుంబ పరిస్థితులపై వచ్చిన వార్తలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్లల్ పవార్ మోతె మండలం సిరికొండ గ్రామంలోని మల్సూర్ కుటుంబాన్ని గురువారం స్వయంగా సందర్శించారు. మల్సూర్ ఇంటిని, అక్కడి పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మల్సూర్ కోడళ్లు పుష్పలత, యశోదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ప్రతులను కలెక్టర్ స్వయంగా అందజేశారు. కుటుంబ సభ్యుల ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన అనంతరం వారి అర్హతల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అంగన్ వాడీ కేంద్రం మరమ్మతులకు రూ.3 లక్షలు

అనంతరం సిరికొండలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవనం మరమ్మతుల కోసం రూ.3 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో సందీప్కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అబ్బుల్లా తదితరులు పాల్గొన్నారు.

భూముల లెక్కలపై కేసీఆర్ అఫిడవిట్ అస్త్రం

హైదరాబాద్, సెప్టెంబరు 17, ఆశ్వి అప్డేట్స్:

తెలంగాణ శాసనసభలో మొదలైన భూముల వివాదం తాజాగా కేసీఆర్ 2004 ఎన్నికల అఫిడవిట్ చుట్టూ తిరుగుతోంది. కేసీఆర్ కుటుంబానికి 1954 నుంచే వందలాది ఎకరాల భూములు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా.. కాంగ్రెస్ వర్గాలు పాత అఫిడవిట్‌ను బయటపెట్టాయి. అందులో కేసీఆర్ పేరిట వ్యవసాయ, వ్యవసాయేతర భూములు సున్నా ఎకరాలుగా నమోదై ఉన్నాయని పేర్కొంటూ కొత్త ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

అఫిడవిట్‌పై కాంగ్రెస్ ప్రశ్నలు

2004 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కేసీఆర్ సమర్పించిన అధికారిక అఫిడవిట్‌లో వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి రెండూ 0 ఎకరాలుగా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 1954 నుంచే వందలాది ఎకరాల జమీందారీ ఆస్తులు ఉన్నాయని కేటీఆర్ చెప్పిన నేపథ్యంలో.. 2004 నాటికి కేసీఆర్ పేరిట సొంత భూములు లేవని ఎందుకు పేర్కొన్నారని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్ చెప్పిన వివరాలు నిజమా? ఎన్నికల అఫిడవిట్‌లోని వివరాలు నిజమా? అంటూ టీపీసీసీ నేతలు నిలదీస్తున్నారు.

రాజకీయంగా వేడెక్కుతున్న వివాదం

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎర్రవల్లి ఫామ్‌హౌస్, సిద్దిపేట పరిసరాల్లోని 440 ఎకరాల భూములపై లెక్కలు ప్రస్తావించిన తర్వాత ఈ వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పే క్రమంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలే ఇప్పుడు ఆ పార్టీకి కొత్త అస్త్రంగా మారాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. 2004లో సున్నా ఎకరాలు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్న కేసీఆర్ కుటుంబానికి 2026 నాటికి వందలాది ఎకరాల భూములు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయనే ప్రశ్నను కాంగ్రెస్ ముందుకు తెస్తోంది.

మరోవైపు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో భూములు కుటుంబ పెద్దల పేరిట ఉండటం సాధారణమని బీఆర్ఎస్ మద్దతుదారులు వాదిస్తున్నారు. 2004 నాటికి కేసీఆర్ పేరిట ప్రత్యేకంగా రిజిస్టర్ కాని పిత్రార్జిత ఆస్తులు అఫిడవిట్‌లో నమోదై ఉండకపోవచ్చని చెబుతున్నారు. కేటీఆర్ ప్రస్తావించింది పూర్వీకుల కాలం నాటి ఆస్తులేనని, కాంగ్రెస్ సగం సమాచారంతో ప్రచారం చేస్తోందని సోషల్ మీడియా కార్యకర్తలు కౌంటర్ ఇస్తున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ అగ్రనేతల అధికారిక స్పందన ఇంకా వెలువడలేదు. కేసీఆర్ కుటుంబ ఆస్తుల చుట్టూ సాగుతున్న ఈ వివాదం.. అసెంబ్లీ నుంచి ప్రెస్‌మీట్లు, పాత అఫిడవిట్ల పరిశీలన వరకు విస్తరించింది. ఫామ్‌హౌస్ భూములపై 30 రోజుల విచారణ నివేదిక వచ్చేలోపు కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు మరింత తీవ్రం కానున్నాయి.

సెప్టెంబరు 17 ముమ్మాటికీ విమోచన దినమే

- **నిజాంను కీర్తించడం కాంగ్రెస్, బీఆర్ఎస్ కపట నాటకం**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

హైదరాబాద్, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్ :

నిజాం నిరంకుశ పాలనను, రజాకార్ల అకృత్యాలను కీర్తిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న రాజకీయాలు సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మండిపడ్డారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ, 'ఆపరేషన్ పోలో' వల్లే హైదరాబాద్‌కు విముక్తి లభించిందని గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరిలో పటేల్ విగ్రహానికి ఆయన ఘన నివాళులర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరైన అధికారిక విమోచన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ దశాబ్దాలుగా పోరాడిందని గుర్తుచేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు, ఎంఐఎం ఒత్తిడి కారణంగా గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, కానీ అమరుల త్యాగాలను గౌరవిస్తూ నరేంద్ర మోదీ సర్కార్ 2022 నుంచి అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ చారిత్రక దినాన్ని 'విలీన దినోత్సవం'గా పేర్కొనడం అత్యంత సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు చేసిన రక్తతర్పణాన్ని, పోరాటాన్ని కేవలం విలీనం అనే పదంతో కుదించలేమన్నారు. భవిష్యత్ తరాలకు ఈ చరితార్థుల త్యాగాలు, పోరాట సత్యాలు తెలియాలంటే ఈ ఘట్టాన్ని పాఠ్యపుస్తకాల్లో సముచితంగా చేర్చాలని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతంలో కేసీఆర్.. నిజాం పాలనను కీర్తించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అమాయకులను



పొట్టనబెట్టుకున్న పరకాల ఊచకోతను, బైరాన్‌పల్లి నరమేధాన్ని, నిజాంరజాకార్ల కాలంలో మహిళలపై జరిగిన అకృత్యాలను వారు ఎలా మరిచిపోయారని నిలదీశారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలవడానికి నిరాకరించిన నిజాం, హైదరాబాద్‌ను 'ఉస్మానిస్తాన'గా మార్చాలని, పాకిస్తాన్‌లో కలపాలని కుట్రలు పన్నాడని పేర్కొన్నారు. రాంజీ గోండ్ నుంచి స్వామి రామానంద తీర్థ వరకు ఎందరో జాతీయవాదులు "వందేమాతరం" నినాదంతో పోరాడారని గుర్తుచేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దృఢమైన నాయకత్వంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' కారణంగానే నిజాం లొంగిపోయాడని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత యూనియన్‌లో అంతర్భాగమైందని ఆయన ఉద్ఘాటించారు. అలాంటి మహనీయుడైన సర్దార్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సంకోచించడం సిగ్గుచేటని విమర్శించారు. ఇదే సందర్భంలో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, చరిత్ర విస్మరించిన వీరులకు సముచిత గుర్తింపు నిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

హైదరాబాద్ విమోచనం చరిత్రాత్మక ఘట్టమే

హైదరాబాద్, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్ :

సరిగ్గా 78 సంవత్సరాల కిందట ఆపరేషన్ పోలో చర్యతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనం చరిత్రాత్మకమైన ఘట్టం జరిగిందని ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తెలిపారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. యేటా మనమందరం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన ఎంతోమంది వీరులను స్మరించుకునేందుకు, వారి వీరగాథలు భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు 2022 నుంచి ఈరోజును కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ అనేక సంస్థానాల విషయంలో సందిగ్ధత కొనసాగిందన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో ఆ సంస్థానాలన్నీ భారత దేశంలో విలీనమయ్యాయని, అందులో హైదరాబాద్ సంస్థానం కూడా ఒకటి అని గుర్తు చేశారు. పటేల్ ఎంతో ముందుచూపుతో ఈ బాధ్యతను భుజాన వేసుకుని సమర్థవంతంగా నిర్వర్తించి వేలాది సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశారన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాం రాజు నిరాకరించడంతో ఆపరేషన్ పోలో చర్య జరపాల్సి వచ్చిందని, అనంతరం నిజాం సైన్యం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17న విలీనం చేశారని చెప్పారు. ఈ విషయంలో సర్దార్ వల్లభ్ భా j□YT పాత్ర మరువలేనిదన్నారు. హైదరాబాద్ వంటి సంస్థానాలను విలీనం చేసి సర్దార్ పటేల్ దేశాన్ని ఉక్కు మాదిరి దృఢంగా నిర్మించారని కొనియాడారు. గాంధీ, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్వాతంత్ర్యం రావడంలో ఎంత కీలక పాత్ర పోషించారో భారతదేశాన్ని ముక్కలు కాకుండా కాపాడటంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతే కీలకపాత్ర పోషించారన్నారు. 19471948 మధ్యకాలంలో భారతదేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయన్నారు. నక్సల్ రహిత భారత్‌గా, ప్రతి రాష్ట్రం శాంతిభద్రతల సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యమని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, ఆయన పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైందన్నారు. ఇటీవల చత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. దీంతో రాష్ట్రంలోని యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది విద్యార్థులు, ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని, రాంజీ గోండు, కుమ్రం భీం, తుర్రేబాజ్ ఖాన్ వంటి ఎందరో గొప్ప వారి త్యాగాల వల్లే తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. భూభాగాన్ని కలుపుకొన్నంత మాత్రాన దేశ సమైక్యత నిలవదు.. దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు, సమాన గౌరవం కల్పిస్తేనే సమైక్యత బలపడుతుంది అని ఆయన ఉద్ఘాటించారు. వేర్వేరు భాషలు, వేర్వేరు దేవుళ్లను పూజించినా.. వేర్వేరు అభిప్రాయాలు ఉన్నా అందరినీ మన రాజ్యాంగం ఒక్కటిగా చూస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యేందుకు నిజాం పాలనలోని రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరులందరికీ అలాగే సర్వార్ వల్లభ్ భాయ్ పటేల్‌కు నా శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత పరేడ్ గ్రౌండ్స్‌లోని వార్ మెమోరియల్ వద్ద 'రీత్ సెర్మనీ' (పుష్పగుచ్ఛం ఉంచే కార్యక్రమం) ద్వారా దేశం కోసం ప్రాణాలర్పించిన యుద్ధ వీరులకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కిషన్‌రెడ్డిలు నివాళు□ర్పించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, బండి సంజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర సాయుధ బలగాల గౌరవ వందనాన్ని వారు స్వీకరించారు. కేంద్ర బలగాలు నిర్వహించిన కవాతు ఎంతో ఆకట్టుకుంది.

నిజాం మంచోడైతే తిరుగుబాటు ఎందుకో?

- **సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్**

హైదరాబాద్, సెప్టెంబర్ 17, ఆశ్వి అప్డేట్స్ :

రజాకార్ల కిరాతకాల నుంచి రక్షణ కోసం పల్లెపల్లెనా ప్రజలు బురుజులు ఎందుకు కట్టుకున్నారో అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఓటు బ్యాంకు దాహంతో, మజ్లిస్ పార్టీకి సాగిలపడి నిజాం నిరంకుశత్వాన్ని గొప్ప పాలనగా చిత్రీకరిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నైజంపై కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. నిన్న అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి నిజాంను వెనుకేసుకొస్తూ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీలో నిజాం పాలనను సమర్థించిన తీరును తప్పుపడుతూ నిజాం పాలన అంత గొప్పదైతే ప్రజాకవి బండి యాదగిరి 'బండి వెనుక బండి కట్టి ఏ బండిల వస్తావు కొడకా నైజాం సర్కరోడా' అంటూ నిజాం సర్కారుకు వ్యతిరేకంగా ఎందుకు గళమెత్తాల్సి వచ్చిందని సూటిగా ప్రశ్నించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా విచ్చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయుధ బలగాల కవాతు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు జన్మదినం జరుపుకుంటున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మోదీకి భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల కిరాతక మారణకాండకు వ్యతిరేకంగా పోరాడిన అమరులకు, స్వాతంత్ర్య సమరయోధులకు ఈ వేదికపై నుంచి ఆయన ఘన నివాళులర్పించారు. నిజాం, రజాకార్లు సాగించిన దౌర్జన్యాలు, మారణహోమం, దేవాలయాలపై దాడులు, ప్రజల కష్టాలను అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, మజ్లిస్ పార్టీకి భయపడి తొక్కిపెట్టే ప్రయత్నం చేశాయని తీవ్రంగా మండిపడ్డారు. నిజాంను గొప్పవాడిగా కీర్తించడం బాధాకరమని అన్నారు. నిజాం పాలన అంత గొప్పదైతే వందేమాతరం రామచంద్ర రావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది మహానుభావులు నిజాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రజాకార్ల కిరాతకాల నుండి రక్షణ కోసం తమ గ్రామాల్లో బురుజులు ఎందుకు కట్టుకోవాల్సి వచ్చింది.. స్వతంత్ర భారతంలో భారత సైన్యం నిజాంపై ట్యాంకర్లతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'వందేమాతరం' పాడుతూ ఉద్యమం చేసిన వందేమాతరం రామచంద్రరావుని అనాడు నిజాం ప్రభుత్వం మతపరమైన గేయమని నిషేధించినట్టే నేడు అదే రీతిలో మజ్లిస్ పార్టీ వందేమాతరాన్ని వ్యతిరేకిస్తోందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని 1980 నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు లాఠీదెబ్బలు తింటూ, కేసులు, జైళ్లను ఎదుర్కొని నిలకడగా పోరాడారని గుర్తుచేశారు. 2029 నాటికి తె

ఓటర్ల నోటీసుల పరిష్కారం మరింత సులభతరం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 :

'సర్' ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించిన నోటీసుల పరిష్కార ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం మరింత సులభతరం చేసింది. ఇప్పటి వరకు ఓటర్ల కు అందించిన నోటీసులను పరిష్కరించేందుకు సంబంధిత ఓటరు కుటుంబ సభ్యులలో ఎవరైనా ఒకరు ఇఆర్ఓ/ఎఇఆర్ఓల ఎదుట వ్యక్తిగతంగా హాజరై తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, అవసరమై సమాచారాన్నిఅందించేందుకు అవకాశం కల్పించినట్లు సీఈవో సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరుకు సంబంధించిన పత్రాలను స్వీకరించి జారీ చేసిన నోటీసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులకు దీనికి సంబంధించిన సమాచారాన్ని అందించామని, దానికి అనుగుణంగా ఓటర్లకు ఇచ్చిన నోటీసులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సవరణ ప్రక్రియ భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

దివ్యాంగులకు చేయూత..!





- **జిల్లాలో 461మందికి 850 దివ్యంగా సహాయ పరికరాలు అందజేత.**
- **దివ్యాంగులు ఆత్మ గౌరవంతో జీవించాలి.**
- **మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు.**

మెదక్ సెప్టెంబర్,17(సిరి న్యూస్)


దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మోదీ గత 25 సంవత్సరాలుగా పేద ప్రజలకు ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. 6 నెలలుగా 461 మంది దివ్యాంగులను గుర్తించి 850 దివ్యంగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దివ్యాంగులు ఈ మధ్య జరిగిన గ్లాస్ కో క్రీడల్లో ప్రపంచంలో 4 వ స్థానం సాధించి 39 పథకాలు ఇండియాకు తీ సుకొచ్చారని , ఇన్ని పథకాలు ఏ క్రీడలలో కూడా ఇండియాకు రాలేదని, దివ్యాంగులు ఎవరికి తక్కువకాదని , ఆత్మవిశ్వాసంతో జీవించాలని అన్నారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్ర దంగా, స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభు త్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులకు అం దుబాటులో ఉండేలా అడ్డంకులు లేని, సమగ్ర, సౌకర్యవంతమైన సమాజ నిర్మాణానికి కేంద్ర ప్ర భుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. సహాయ పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగుల చలనశీ లత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపా ల్లో స్వయం ఆధారితత మెరుగుపడటంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దో హదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్వో అంబాదాస్ రాజే శ్వర్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల స్ఫూర్తితో సమైక్యతను కాపాడుకుందాం

- **జాతీయ సమైక్యతా దినోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి.**

మెదక్ సెప్టెంబర్,17(సిరి న్యూస్)

భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్స వాన్ని పురస్కరించుకుని మెదక్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవే శారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను కూడా ఎగరవేశారు. ఈ సందర్భంగా పద్మా దే వేందర్‌రెడ్డి మాట్లాడుతూ..రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజాస్వామిక వ్యవస్థలోకి అడుగుపె



ట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఆనాడు తెలంగాణ సమాజం సాగించిన పోరాటం, యోధుల త్యాగాలు చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.సమైక్యత అంటే సరిహద్దులు కలవడం మాత్రమే కాదు.. మనసులు కలవడం అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, విభిన్న సంస్కృతుల మధ్య సామరస్యం, పరస్పర గౌరవం కొనసాగినప్పుడే దేశ సమైక్యత మరింత బలపడుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ చాటిన సామరస్యవిలువలు,జవ హర్‌లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం,మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దే శభక్తి, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చాకచక్యంతో సంస్థానాల విలీనం జరిగి దేశం ఏకీకృతమైందని వివరించారు. ఆనాటి మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్యరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. అంజనేయులు, కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు అంకం చంద్ర కళ,మెంగాని విజయలక్ష్మి,భీమరి కిషోర్, మాయ మల్లేశం, మెదక్ & హవేలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజగౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు,మాజీ సర్పంచ్ లు , మెదక్ పట్ట ణ,మండల నాయకులు,బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- **విశ్వకర్మల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా**
- **కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా.**
- **విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ.**
- **కార్మిక గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి.**

మెదక్ సెప్టెంబర్,17(సిరి న్యూస్)

విశ్వకర్మల సంక్షేమ ప్రభుత్వమే ధ్యేయమని. విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని కార్మిక గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మంత్రి,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో విశ్వకర్మ చి త్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భం గా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. విశాఖర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉం దన్నారు. విశ్వకర్మల కోసం ఏటీసీ లలో కోర్సు ప్రారంభించేలా సిఫారసు చేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసంలో విశ్వకర్మలకు అవకాశం కల్పి స్తామన్నారు. విశకర్మలు నూతన టెక్నాలజీ అం దిపుచ్చుకోవాలన్నారు.విశ్వకర్మ సమస్యలన్నీ ము ఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.అనంతరం రాందాస్ చౌరస్తాలో విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీవి .శ్రీని వాస్ రావు, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,



కౌన్సిలర్ శివరామకృష్ణ, ప్రముఖ వైద్యులు డా. నవీన్ చారి, పంచాయతి రాజ్ ఎస్ఈ నర్సింలు, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్, విశ్వ కర్మ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూనా రవి చారి, శ్రీనివాస్ చారి, సంగయ్య చారి,శివన్నగారి నరసింహ చారి, శంకర్ దయాల్ చారి,మిన్నూర్ శ్రీనివాస్ చారి, వేణు చారి, కరాటే నగేష్ చారి, రాచపల్లి శ్రీనివాస్ చారి, ప్రవీణ్ చారి, మహే శ్వరాచారి ఆచార్యులు, నవీన్ చారి, చదువుల యాదగిరి,శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం చారి, సత్యనారాయణ చారి, శంక రయ్య చారి, విశ్వకర్మ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గంగాధర్, అశోక్ శ్రీనివాస్ చౌదరి, బాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

పెద్ద శంకరంపేట స్వర్ణకార సంఘ భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భం గా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం బాధ్యులు బాయి కాడి నర్సింలు, లక్ష్మణ్, సంతోష్ కుమార్, శ్రీకాంత్, నరసింహ చారి, రామాచారి, సంతోష్, మహేష్,శ్రీని వాస్, స్వర్ణకార సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గీతంలో ఘనంగా అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు

పటాన్ చెరు, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

సేవా స్ఫూర్తిని, శ్రద్ధను చాటుతూ, హైదరాబా దు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హౌస్ కీపింగ్ విభాగం 'ప్రతి శుభ్రమైన ప్రదేశం వెనుక, శ్రద్ధ వహించే ఒక బృందం ఉంటుంది' అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ హౌస్ కీపింగ్ వారోత్సవాలు 2026ను ఘనంగా జరుపుకుం ది. ప్రాంగణం పరిశుభ్రంగా,సౌకర్యవంతంగా, ఆహ్వానించదగినదిగా ఉంచడానికి తెర వెనుక ని శ్శబ్దంగా పనిచేసే అంకితభావం గల బృందాన్ని ఈ వేడుక గుర్తించింది. వారి పని తరచుగా గు ర్తించకపోవచ్చు, బహుశా అదే మంచి సేవకు గొప్ప నిదర్శనం. ప్రతిదీ సజావుగా సాగినప్పు డు, దానిని సాకారం చేసే వ్యక్తులు అరుదుగా కనిపిస్తారు.హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, హౌస్ కీపింగ్ బృందం యొక్క నిబద్ధతను, బాధ్యతను ప్రశంసించగా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్,



సజాతైన ప్రాంగణ అనుభవాన్ని సృష్టించడంలో వారి సహకారాన్ని గుర్తించారు.గణేష వందనతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో, వారం రోజుల పాటు జరిగే వేడుకల వీడియోను ప్రదర్శించా రు. వినోద భరితమైన ఆటలు, బహుమతుల పంపిణీ, ఆ తరువాత హౌస్ కీపింగ్ బృంద సభ్యులతో ఉత్సాహ భరితమైన సాంస్కృతిక కా ర్యక్రమం జరిగాయి. తేనీరు విందుతో కూడిన ఆత్మీయ సమావేశంతో ఈ వేడుక ముగిసింది. దీంతో హౌస్ కీపింగ్ బృందం తాము విలువైన వారిగా, గౌరవించబడిన వారిగా భావించింది. దాని సందేశం చాలా సరళ మైనది, గొప్ప సేవ అంటే ఎల్లప్పుడూ కనిపించడం కాదు, అది శ్రద్ధ చూపడం, నిలకడగా ఉండటం, ప్రతి అనుభ వాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగేలా చేయడం ముఖ్యమన్నారు.

మేడ్చల్ లో ఘనంగా విశ్వకర్మ యజ్ఞం



మేడ్చల్ సెప్టెంబర్ 17(సిరి న్యూస్)

మేడ్చల్ : విశ్వకర్మ జయంతి సందర్భం గా మెడ్చల్‌లో విశ్వబ్రాహ్మణుల ఆధ్వ ర్యంలో విశ్వకర్మ యజ్ఞంను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమం, యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు.
విశ్వకర్మ భగవానుడిని దేవశిల్పి, నిర్మాణ కళకు ప్రతీకగా భావిస్తూ, శిల్పకారులు, కార్మికులు, సాంకేతిక రంగానికి చెందిన వారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించా రు. యజ్ఞంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్ర తినిధులు, సభ్యులు, విష్ణుచారి, సురేషచా రి, సత్యనారాయణ చారి రవి శంకర్ చారి బాలరాజ్ చారి, శేఖర్ చారి, సంతోష్ చారి స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రపంచానికి నైపుణ్యం, సృజనాత్మకత, కష్టపడి పనిచేసే స్ఫూర్తిని అందించిన విశ్వకర్మ భగవానుడి ఆశీస్సు లతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతో షాలు,
ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని నిర్వాహ కులు ఆకాంక్షించారు.యజ్ఞం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వా తావరణంలో విజయవంతగా ముగిసింది విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, అభి వృద్ధి మరింత పెరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మండల కేంద్రమైన కొల్చారంలో మండల విశ్వకర్మ జయంతి వేడుకలు

కొల్చారం సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

మండల కేంద్రమైన కొల్చారం గ్రామం లోని స్థానిక కాళికాదేవి ఆలయ ప్రాంగ ణంలో విశ్వకర్మ జయంతిని గురువారం నాడు పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరిం చడం జరిగింది విశ్వకర్మ భగవానుడు భూమి ఆకాశము సూర్యచంద్రులు లేన ప్పుడు స్వయంభుగా ఉద్భవించినాడు విశ్వకర్మ సృష్టికి అవసరమయ్యే పనిము ట్లు దేవతలకు నగరాలను అనగా ద్వారక మరియు హస్తినాపురం స్వర్ణ లోకం మాయాసభ ఇంద్ర భవనమును నిర్మిం చాడు ఇంత చారిత్రా కలిగినటువంటి విశ్వకర్మ భగవానుని యొక్క జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరిపి సెలవు దినముగా ప్రకటించాలని ప్రభుత్వం ని కోరడం జరిగినది గ్రామస్థాయిలో ఉన్న టువంటి విశ్వకర్మలు ఎలాంటి పనులు లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారు కావున ఇట్టి విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి 50 సంవత్సరాలు నిండిన వారందరికి పెన్షన్ మంజూరూ చే యగలరని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షుడు వడ్ల ప్రభాకర్ చారి గ్రామ అధ్యక్షులు దుర్గపతి చారి పాండు రంగాచారి సిద్దయ్య చారి నరసింహ చారి వీరస్వామి చారి శ్రీనివాస్ చారి శివకుమా ర్ చారి కరుణాకరాచారి శ్రవణ్ చారి వి శ్వేశ్వర్ చారి మరియు మహిళా మణులు పాల్గొనడం జరిగింది

పోచంశెట్టిపల్లిలో తెలంగాణ విమోచన దినోత్సవం



కొల్చారం సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

తెలంగాణ సెప్టెంబర్ 17 రోజులు పుర స్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్ట్15 స్వాతంత్ర్యం లభించగా మనకు మాత్రం నైజాం సర్కార్ నుండి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి లభించిందని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల నైజాం సర్కారు నుండి విముక్తి లభించింది కనుక విమోచన దినోత్సవం జరుపుకున్నట్లు తెలి పారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దయాకర్,పగుడాల ప్రవీన్,రఘు దాది కన్నయ్యా Belక్ష్మినారాయణా కొమ్ముల రాజు v మధు సాయిని యాదగిరి జహీర్ పాషా వడ్డె శ్రీశైలం, మంగలి లింగం వెంకటేశం Gతదితరులు పాల్గోన్నారు.

ఘనంగా ప్రజా పాలన విమోచన దినోత్సవం



- **జెండా ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్**

కొల్చారం సెప్టెంబర్ 17 (సిరి న్యూస్.)

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ప్రజా పాలన తెలంగాణ విమోచన దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్ జాతీయ జెండాను ఆవి ష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, కరోబార్ వడ్ల ప్రభా కర్, సొసైటీ చైర్మన్ మనోహర్, సొసైటీ సీఈఓ కృష్ణ, బిట్ల నర్సింలు, ఎర్రోళ్ల శ్రీను, నేరెళ్ల సత్యనారాయణ, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ బాలరాజుతో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొ న్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..




- ప్రత్యేక పూజలు నిర్వహించిన భూపాల్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

బీహెచ్ఈఎల్ టౌన్షిప్లోని విశ్వకర్మ దేవాలయ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని విశ్వకర్మ మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వకర్మ మహర్షి శిల్పకళ, వాస్తుశాస్త్రం, యంత్ర నిర్మాణానికి ప్రతీకగా భావించబడుతున్నారని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా శిల్పులు, వృత్తిదారులు, కార్మికులు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం ఓల్డ్ ఎంఐజీ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు రాకేష్, టింకు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు



పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

పెద్ద శంకరంపేటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పెద్ద శంకరంపేట లోని రామాలయంలో మోడీ పుట్టిన రోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విఠల్, మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, బిజేవైఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ, నాయకులు బోలా శంకర్, భూషణం, నర్సింలు, అంజయ్య, వెంకయ్య, అరె అనిల్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

- ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



పటాన్ చెరు, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గడ్డ పోతారం మున్సిపాలిటీలో బిజెపి కన్వీనర్, అధ్యక్షులు మద్దూరి రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగర వేస్తున్న నవభారత సారథి, భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినాన్ని పురస్కరించుకుని వావిలాల అంగన్వాడీ పాఠశాలలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. మద్దూరి రాజు చేతుల మీదుగా కేక్ కట్ చేసి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు నల్లగండ్ల అశోక్ కుమార్, మున్సిపాలిటీ ఓబీసి మోర్చా అధ్యక్షులు మద్దూరి బాలయ్య, బూత్ అధ్యక్షులు నారబోయిన ఓంకార్, సీనియర్ నాయకులు మద్దూరి మహేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో ప్రజా పాలన దినోత్సవం

- ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



నిడమనూరు, సెప్టెంబర్17, సిరిన్యూస్:

సెప్టెంబర్ 17 ను ప్రజా పాలన దినోత్సవంలో బాగంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద మంగళ వారం జాతీయ జెండా ఆవిష్కరించారు. నాటి నైజాం ప్రాంతం 1948 సెప్టెంబర్ 17 న భారత్ లో కలిసింది. భారత ప్రభుత్వం నాడు ఆపరేషన్ పోలో నిర్వహించి నిజాం పాలన నుంచి విముక్తి కలిగించారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, విజయ్ కుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తండాలకు పంచాయతీ హోదా.. గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగు

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషికి కృతజ్ఞతగా శేంషారెడ్డిపల్లి తండాలో బీఆర్ఎస్ శ్రేణుల పాలాభిషేకం
- గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పనపై హర్షం



వెల్దుర్తి,సెప్టెంబర్17,(సిరి న్యూస్):

తండాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీల హోదా కల్పించి గిరిజనుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కృతజ్ఞతగా గురువారం వెల్దుర్తి మండలం శేంషా రెడ్డి పల్లి తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నినాదాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన గ్రామాలకు స్వయం పాలనకు మార్గం సుగమమైందన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు వారి అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, తోట నరసింహులు, రమేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు, పడిగే నరసింహులు, వెల్దుర్తి సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, శేంషా రెడ్డిపల్లి సర్పంచ్ గణేష్ నాయక్, చెర్ల పల్లి తండా సర్పంచ్, వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, శేఖర్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.


కరెంట్ కోతలు షురూ

- సబ్ స్టేషన్ వద్ద రైతుల మహా ధర్నా
- రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

మండలంలో వ్యవసాయానికి విద్యుత్ కోతలు తీవ్రం కావడంతో గురువారం నాడు రైతన్నలు తీవ్ర ఆగ్రహంతో రోడ్డెక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని, కొన్ని గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తుండడంతో పంట పొలాలు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పేటలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నాలు, రోడ్డు దిగ్బంధనలు చేపట్టారు. ప్రస్తుతం వరి, పత్తి తదితర పంటలకు నీళ్లు తీవ్రంగా అవసరమున్న





సమయమని అయితే అధికారులు ముందస్తు సమాచారం లేకుండానే గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు .రాత్రి వేళలో ఎప్పుడు కరెంటు వస్తుందో... ఎప్పుడు పోతుందో... తెలియక పొలాల వద్ద రైతులు పాములు, తేళ్లకు భయపడుతూ జాగారాలు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వోల్టేజి రావడం వల్ల మోటార్లు స్టార్టర్లు కాలిపోయి వేల రూపాయల నష్టం వాటిల్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చినా... తీరా అధికారంలోకి వచ్చాక కనీసం 8 నుంచి 10 గంటల వరకు కూడా సరిగ్గా కరెంటు ఇవ్వడం లేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వం పై మండి పడ్డారు.

ధర్నా ప్రదేశాలకు చేరుకొని రైతులకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నేతలు తక్షణమే 24 గంటల ఉచిత విద్యుత్తు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పేట విద్యుత్ అధికారి శ్యాంసుందర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



- గుమ్మడిదలలో జాతీయ జెండా ఆవిష్కరణ మిఠాయిలు పంపిణీ

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నర్సంపల్లి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి మోదీ చేస్తున్న కృషి, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వారు ప్రస్తావించారు. దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా నరేంద్ర మోదీ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయలక్ష్మి, మండల బీజేపీ అధ్యక్షుడు చింతల యాదగిరి, గోపర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి, ఐలేష్, రామ్రెడ్డి, రవీందర్ రెడ్డి, వేణు, పాల్రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, విజయ్ కుమార్, రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంజన, శ్రీనివాస్ రెడ్డి, తల నర్సింలు, వెంకటరామిరెడ్డి, జైపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, విజయ్ కుమార్ యాదవ్, ఆంజనేయులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం హుండీ లెక్కింపు


- రూ.18.05 లక్షల ఆదాయం
- అన్నదానం హుండీ ద్వారా రూ.65,980 రాబడి

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. లలితా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానానికి భక్తుల నుంచి వచ్చిన నగదు కానుకలను లెక్కించారు. మొత్తం రూ.18,00,598 నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా దేవస్థానంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని కూడా లెక్కించగా రూ.65,980 వచ్చినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో డివిజనల్ ఇన్స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వహణాధికారి రామబ్రహ్మాచారి, మాజీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మాజీ ధర్మకర్తలు శ్రీనివాస్ గౌడ్, యాదగిరి గౌడ్, కృష్ణ, కౌన్సిలర్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ వేణు, గ్రామ పెద్దలు కావలి శంకర్తో పాటు భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజనుల గుండెల్లో కేసీఆర్‌దే స్థానం!



- తండాల అభివృద్ధికి బాటలు వేసింది కేసీఆరే ప్రభుత్వమే.
- రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతానికి పెంపు..
- సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత కేసిఆర్ దే.
- కేసీఆర్ చిత్రపటానికి గిరిజన మహిళల క్షీరాభిషేకం.
- కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి?.. రైతులు,గిరిజనుల సమస్యలు పట్టవా?
- మెదక్ మాజీ ఎమ్మెల్సీ సిరి సుభాష్ రెడ్డి.

మెదక్ సెప్టెంబర్,17(సిరి న్యూస్)

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ ఎమ్మెల్సీ సిరి సుభాష్ రెడ్డి అన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచడంతో పాటు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి మౌలిక వసతులు కల్పించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. గురువారం హవెలిఘనపూర్ మండలం సుల్తాన్పూర్ తండాలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డితో కలిసి పద్మా దేవేందర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, గిరిజన మహిళలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తండాకు చేరుకున్న నాయకులకు గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం బంజారా



సంప్రదాయ నృత్యాల్లో పద్మా దేవేందర్రెడ్డి ఉత్సాహంగా పాల్గొనడంతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పద్మా దేవేందర్రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేసిందన్నారు. రిజర్వేషన్ల పెంపుతో పాటు తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య వంటి మౌలిక వసతులు కల్పించిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్న ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి విమర్శించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. తండాల్లో తాగునీటి సమస్యలు కూడా తలెత్తుతున్నాయని పేర్కొంటూ రైతులు, గిరిజనుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్పూర్ తండా సర్పంచ్ రమేష్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్యరెడ్డి, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజగౌడ్, సీహెచ్.శ్రీనివాస్రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల. మల్లికార్జున్గౌడ్, బట్టి జగపతి, హవెలిఘనపూర్ సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రాజు, నాగపూర్ సొసైటీ చైర్మన్ శ్రీహరి,మాజీ సర్పంచులు యామిరెడ్డి లింగం, శ్రీహరి, సాయిగౌడ్, మండల,గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గిరిజన మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో అప్రమత్తతే కీలకం

- **ప్రజలు అధికారుల సూచనలు పాటించాలి: తహసీల్దార్ విజ్ఞప్తి**

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):



వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం కోరారు. గుమ్మడిదల మండల పరిధిలో వినాయక నవరాత్రుల అనంతరం నిమజ్జన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, నీటిపారుదల, వైద్య తదితర శాఖల అధికారులకు గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జనాన్ని అధికారులు ముందుగా గుర్తించిన ప్రదేశాల్లోనే నిర్వహించాలని, అనధికారిక ప్రాంతాల్లో విగ్రహాలను నిమజ్జనం చేయవద్దని సూచించారు. బారికేడ్లు ఏర్పాటు చేసిన లోతైన, ప్రమాదకర ప్రాంతాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదన్నారు. అధికారులు, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

చిన్నపిల్లలు, విద్యార్థులను తల్లిదండ్రులు ఒంటరిగా చెరువులు, కుంటల వద్దకు పంపవద్దని తహసీల్దార్ సూచించారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో సెప్టెంబర్ 16న ఆరుగురు విద్యార్థులు నీటమునిగి మృతి చెందిన ఘటన నేపథ్యంలో నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈత రాని వారు నీటిలోకి దిగరాదని, విగ్రహాల నిమజ్జనాన్ని సురక్షిత దూరం నుంచే వీక్షించాలని సూచించారు. మద్యం సేవించి ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, అలాంటి వారిని నియంత్రించేందుకు సహకరించాలని కోరారు.

విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్త

నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ సిబ్బంది సూచించిన మార్గాల్లోనే ఊరేగింపులు నిర్వహించుకోవాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే సమీపంలోని పోలీస్, రెవెన్యూ లేదా ఇతర అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సురక్షితంగా, సంతోషకరంగా నిర్వహించేందుకు ప్రజలందరూ అధికార యంత్రాంగానికి సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు

- **విద్యారంగానికి విశేష సేవలందించిన ఆరుగురికి సత్కారం**

గుమ్మడిదల, సెప్టెంబర్ 17(సిరి న్యూస్):



గుమ్మడిదల మండలంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల వనరుల కేంద్రంలో మధ్యాహ్నం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యారంగానికి అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేశారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మండల విద్యాధికారి పౌలీన ముఖ్య అతిథులుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో వారి సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఆరుగురికి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు

మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో జెడ్పీ ఉన్నత పాఠశాల గుమ్మడిదల ప్రధానోపాధ్యాయురాలు కె. సుబ్బలక్ష్మి, జెడ్పీ ఉన్నత పాఠశాల బొంతపల్లి ప్రధానోపాధ్యాయ బాధ్యతలు నిర్వహిస్తున్న ఏవీఎస్ఎన్ ప్రసాద్, దోమడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాణిశ్రీ, అన్నారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమరావతి, నల్లవల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సిద్దయ్య, బొంతపల్లి విద్యా సముదాయ వనరుల వ్యక్తి సిహెచ్. మురళి ఉన్నారు.

ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. వారి సేవలను గుర్తించి మండల స్థాయిలో పురస్కారాలకు ఎంపిక చేయడం పట్ల తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో
మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామాయంపేటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



- **అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు.**

రామాయంపేట, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

రామాయంపేట మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీ కార్యాలయంతో పాటు పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. రామాయంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రజనీకుమారి జాతీయ జెండాను ఎగురవేసి ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బాలరాజు, సీఐ కార్యాలయం వద్ద సీఐ సైదా, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో షాజీలుద్దీన్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా అమరవీరుల స్తూపం వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు అవినాష్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.



మున్సిపాలిటీలో ప్రజా పాలన దినోత్సవం

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు సూచనలతో ప్రజా పాలన దినోత్సవాన్ని మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లావణ్య నాగరాజు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎందరో అమరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియా గాంధీ చేసిన కృషి ఎనలేనిదని చైర్మన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయే పరిస్థితి ఉన్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకత్వం ముందడుగు వేసిందని, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ



- **ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ**
- **ప్రజాపాలన ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాలు**

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మండలం, పురపాలక సంఘం పరిధిలో గురువారం ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి కార్యక్రమాలను నిర్వహించారు. గుమ్మడిదల పురపాలక సంఘం కార్యాలయం, మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. సందర్భంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సంస్థల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల ద్వారా అందే సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, ప్రభుత్వ సేవలను వేగంగా అందించడం, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారుల బాధ్యత వంటి అంశాలపై కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ పంచాయతీల్లోనూ వేడుకలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోనూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవం వందనం తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం, పురపాలక సంఘం, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీల్లోనూ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో దినోత్సవం సందడిగా సాగింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే ప్రజాపాలనకు ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, తహసీల్దార్ పరమేశం, కమిషనర్ దశరథ, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మండల విద్యాధికారి పౌలీనా, మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య, కౌన్సిలర్లు మాధవి, కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగరావు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తులసిదాస్, నాయకులు గోవర్ధన్ రెడ్డి,పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



- **భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, హోమాలు**

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాసోజి రవీంద్ర చారి, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, నాయకులు పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సంఘం సభ్యులు వి. లక్ష్మణ్ చారి, రమేష్ చారి, అశోక్ చారి, ఆంజనేయులు చారి, సత్యనారాయణ చారి, భాస్కర్ చారి, దామోదర్ చారి, నరసింహ చారి, కృష్ణ చారి, రామచందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు

- **ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం**

పెద్ద శంకరం పేట,

సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):





పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పెద్ద శంకరంపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతి కుమార్, ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు, భక్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజనులకు స్వర్ణయుగం కేసీఆర్ పాలన



- **రిజర్వేషన్ ప్రకటించిన రోజును సంబరంగా నిర్వహించిన గిరిజన నాయకులు**

నిడమనూరు, సెప్టెంబర్17 , సిరి న్యూస్:

గిరిజనులకు అండగా నిలిచింది కెసిఆర్ మాత్రమేనని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులూ బొల్లం సైదులు పేర్కొన్నారు .మంగళవారం నిడమనూరు మండలం మార్ల గడ్డ తండా లో మాజీ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి బీ ఆర్ ఎస్ నాయకులు, స్థానిక గిరిజనులతో కలిసి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ గిరిజనులకు చేసిన సేవకు గుర్తుగా పార్టీ ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించారు.
గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తండాలు, గూడేల్లోని గిరిజనులు గుర్తుచేసుకుంటున్నారని మండల సీనియర్ నాయకులు బొల్లం సైదులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, లకమాల మధుబాబు పేర్కొన్నారు .సెప్టెంబర్ 17న గిరిజన రిజర్వేషన్ల అమలుకు సంబంధించి కేసీఆర్ చేసిన ప్రకటనను పురస్కరించుకొని గిరిజనులు సంబురాలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గిరిజనులకు హక్కులు, ఆత్మ గౌరవం, భూమి, రిజర్వేషన్లు, విద్య, ఉపాధి, స్వయం పాలనకు ప్రాధాన్యత లభించిందన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వయం పాలనకు బాటలు వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమం, ఉపాధి రంగాల్లో గిరిజనుల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలోతు విజయ్కుమార్, మందలపు మురళి , గన్నెపాక లక్ష్మణ్, బత్తిన నరేందర్, మాజీ ఎంపిటిసి చిలుముల సంతోష్ కుమార్, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి నిడమనూరు వార్డు సభ్యుడు ఆదిముల్ల భాస్కర్, బూడిద రాజు యాదవ్,సత్యనారాయణ, వైట్ల శ్రీనివాస్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

75 దీపాలతో మోదీ జన్మదిన వేడుకలు..



- ఎల్ఐజీ కాలనీలో ఘనంగా కార్యక్రమం..
- మోదీ సేవలను కొనియాడిన బీజేపీ నాయకులు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ కాలనీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, 75 దీపాలను వెలిగించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి దూర్జటి శైలజ మాట్లాడుతూ మోదీ పాలనలో భారత్ అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పొందిందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు.

మోదీ వ్యక్తి మాత్రమే కాదని, దేశ అభివృద్ధికి శక్తిగా బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు రజని, ప్రధాన కార్యదర్శి నారాయణ, నాయకులు నందారెడ్డి, డి.డి. శర్మ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బోయగీత, బసమ్మ, రాజేశ్వరీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌన్సిలర్ జగన్ ఆధ్వర్యంలో మోదీ జన్మ దిన వేడుకలు



సంగారెడ్డి, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దుతున్న ప్రజా నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోడీ 76 వ జన్మదిన సందర్భంగా ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని మూడో వార్డు లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మూడో వార్డు కౌన్సిల్ జగన్ ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. మూడో వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి మ్యాట్లు అంద జేశారు. కేంద్రం పిల్లల చే కేకు కట్ చేయించారు. అనంతరం విద్యార్థుల కు మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే వార్డులో మొక్కలను కూడా సంగారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్, బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ పంపిణీ చేశారు.

పెన్షన్ లబ్ధిదారుల వివరాల నమోదు



- అర్హుల క్షేత్రస్థాయి పరిశీలన

మునిపల్లి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం మునిపల్లి మండలం ముగ్ధంపల్లి గ్రామంలో పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్‌గా వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ కుమార్ అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలను పరిశీలించి ధ్రువీకరణ, తనిఖీ నిర్వహించి లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా అర్హులకు పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. గత పదేళ్లుగా పెన్షన్లు, రేషన్ కార్డులు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ముగ్ధంపల్లి గ్రామానికి చెందిన సుమారు 17 మంది లబ్ధిదారుల పెన్షన్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, గ్రామస్తులు వీరేశం, ఫిరోజ్ ఖాన్, ఈశ్వరయ్య, నాగిశెట్టి, చాంపాషా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

తూప్రాన్ సెప్టెంబర్ 17 సిరి న్యూస్

తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలో గురువారం విశ్వకర్మ జయంతి సందర్భంగా తూప్రాన్‌లోని బ్రహ్మం గారి గుడిలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జెండాను ఎగురవేసి విశ్వకర్మ భగవాన్ ఆశీస్సులతో సమాజంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వృత్తి నైపుణ్యంతో అభివృద్ధి సాధించాలని విశ్వకర్మ నాయకులు ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు కమ్మరి శ్రీధర్ చారి మేడోజి రామచంద్రం చారి కమ్మరి రాజు చారి కమ్మరి రాఘవ చారి కమ్మరి రాజశేఖర్ చారి కమ్మరి వినయ్ కుమార్ చారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

ట్రాఫికర్!

కోదాడలో నరకప్రాయంగా మారిన ట్రాఫిక్

- ఎగుడుదిగుడు ఇరుకు రోడ్లతో ప్రజల అవస్థలు
- ఖమ్మం, సూర్యాపేట, హుజూర్‌నగర్ రహదారులపై తీవ్ర వాహన స్తంభన
- పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ ఆసుపత్రులు, కార్పొరేట్ ల్యాబ్‌లు
- పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే అడ్డదిడ్డంగా వాహనాలు
- ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకుపోతున్న అంబులెన్స్‌లు
- శాశ్వత ప్రణాళికలు లేక అటకెక్కిన పట్టణ మాస్టర్ ప్లాన్
- మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారుల మధ్య కొరవడిన సమన్వయం
- ద్విచక్ర వాహనదారులకు తప్పని రోడ్డు ప్రమాదాలు
- ప్రధాన కూడలి, క్రాస్ రోడ్లను వెడల్పు చేయాలని డిమాండ్

కోదాడ, సిరి న్యూస్

వాణిజ్యపరంగా, భౌగోళికంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత కీలకమైన కోదాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పతాక స్థాయికి చేరాయి. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి తగ్గట్టుగా పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరించకపోవడం, ఉన్న రోడ్లన్నీ ఎగుడుదిగుడుగా మారిపోవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో గ్రామ పంచాయతీ స్థాయి నుంచి నేడు మున్సిపాలిటీగా రూపాంతరం చెందినప్పటికీ.. మౌలిక వసతుల కల్పనలో, రోడ్ల వెడల్పులో ఎలాంటి పురోగతి లేకపోవడంతో పట్టణ ప్రధాన రహదారులు ఇరుకు సందులను తలపిస్తున్నాయి. పాలకవర్గం అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం వెరసి కోదాడ ప్రజలకు ప్రయాణం ఓ నిత్య శాపంగా మారింది.

ప్రధాన రోడ్లపై నిత్యం వాహనాల రద్దీ

కోదాడను కలిపే మూడు కీలక రహదారులైన సూర్యాపేట రోడ్డు, ఖమ్మం రోడ్డు, హుజూర్‌నగర్ రోడ్లపై నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ముఖ్యంగా ఖమ్మం రోడ్డులో భారీ వాణిజ్య సముదాయాలు,

ల్యాబ్‌లు ఉండటంతో రోడ్లపైనే అడ్డదిడ్డంగా వాహనాలు ఆపుతున్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు నడవడానికి కూడా వీల్లేకుండా పోయింది. హుజూర్‌నగర్ రోడ్డులో ప్రముఖ విద్యాసంస్థలు, పెద్ద ఆసుపత్రులు ఉండటంతో పాఠశాలల వేళల్లో, అత్యవసర సమయాల్లో విద్యార్థులు, రోగులు



ట్రాఫిక్ ఊబిలో చిక్కుకుని నరకయాతన అనుభవిస్తున్నారు. వీటికి తోడు ప్రధాన రహదారులపై గుంతలతో ప్రయాణం నరకప్రాయమైంది. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించబోయి అదుపుతప్పి కిందపడి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకుంటున్న ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. వృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటాలంటేనే భయంతో వణికిపోవాల్సిన పరిస్థితులు దాపురించాయి.

పార్కింగ్ లేని ఆసుపత్రుల దందా..

కోదాడ పట్టణం పరిసర ప్రాంతాల్లోని వందలాది గ్రామాలకు ప్రధాన వాణిజ్య, విద్యా, వైద్య కేంద్రంగా మారింది. జనాభా పెరగడంతో పాటు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వందలాది ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లు, షాపింగ్ మాల్స్ పుట్టగొడుగుల్లా వెలిశాయి. మున్సిపల్ నిబంధనల ప్రకారం భారీ వాణిజ్య భవనాలు, ఆసుపత్రులకు సెల్లార్ పార్కింగ్ తప్పనిసరిగా ఉండాలి. కానీ, నిబంధనలను బేఖాతరు చేస్తూ రోడ్లను ఆనుకుని నిర్మించిన భవనాలకు అధికారులు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి బంధువులు తమ వాహనాలను ప్రధాన రహదారులపైనే పార్క్ చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతోంది. చివరకు ప్రాణాపాయ స్థితిలో రోగులను తీసుకెళ్లే అంబులెన్స్‌లు సైతం ఈ ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకుపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.

అటకెక్కిన మాస్టర్ ప్లాన్

పట్టణ అభివృద్ధి విషయంలో మున్సిపల్ అధికారులు, రోడ్లు, భవనాల శాఖ అధికారులకు కనీస ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్థితికి ప్రధాన కారణం. పట్టణ విస్తరణకు అనుగుణంగా రూపుదిద్దుకోవాల్సిన మాస్టర్ ప్లాన్ దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమై అటకెక్కింది. అటు మున్సిపల్, ఇటు ఆర్‌అండ్‌బీ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించింది. ఏ విభాగం ఎప్పుడు పనులు చేపడుతుందో, ఎందుకు నిలిపివేస్తుందో అధికారులకే తెలియని అయోమయం నెలకొంది. శాశ్వత ప్రణాళికలు లేకుండా కంటితుడుపు చర్యగా అరకొర ప్యాచ్‌వర్కులు చేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు.

జంక్షన్ల విస్తరణే శాశ్వత పరిష్కారం..

కోదాడలో ట్రాఫిక్ సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ప్రధాన కూడళ్ల విస్తరణ ఒక్కటే మార్గం. సూర్యాపేట, ఖమ్మం, హుజూర్‌నగర్ రహదారులు కలిసే ప్రధాన జంక్షన్, ఖమ్మం క్రాస్ రోడ్, పాతకొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో తక్షణమే రోడ్ల విస్తరణ చేపట్టాలి. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆక్రమణలను తొలగించి, రోడ్లపై పార్కింగ్ చేయిస్తున్న వాణిజ్య భవనాలు, ఆసుపత్రులపై భారీ జరిమానాలు విధించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఎగుడుదిగుడు రోడ్లను రీ కార్పెటింగ్ చేసి సమం చేయాలి. కుంభకర్ణ నిద్రలో జోగుతున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి సమగ్ర కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోతే ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోవడం ఖాయం.

పిల్లల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి





- పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య.

రామాయంపేట, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా అన్నారు. పోషణ మాసం పురస్కరించుకుని రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి పోషణ మాసం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఎంతో అవసరమని తెలియజేస్తూ పాల్గొన్న వారితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గజవాడ లావణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. సీడీపీవో స్వరూప మాట్లాడుతూ "మన అంగన్‌వాడీ-మన బాధ్యత, మన ఆరోగ్యం-మన బాధ్యత" అనే నినాదంతో ఐసీడీఎస్ పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ప్రారంభమై తొమ్మిదేళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గర్భిణీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. సహజంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, వాటి వినియోగంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బాలరాజు, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు గుప్తా, దేవుని రంజిత్, పుట్టి సందీప్, గుగులోతు రవి నాయక్, మద్దెల మాధవి, చౌదరి చరిత, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- ఎస్టి గ్రామ పంచాయతీలలో ర్యాలీలు పాలాభిషేకం
- టిఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు సమచిత న్యాయం జరిగింది
- తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం
- ఐదు సంవత్సరాలు గడిచాయి
- కెసిఆర్ రిజర్వేషన్ 6% నుండి 10% పెంచారు
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)



బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ సెప్టెంబర్ 15 నాడు గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్ 10% పెంచారు అదేవిధంగా తాండాలను గ్రామ పంచాయతీలుగా చేసి ఐదు సంపత్సరాలు గడిచిన సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ చౌరస్తాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాధాన్యత పెరిగింది అని ఎస్టీ సోదరులకు స్వ పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ తాండాలను గ్రామ పంచాయతీలుగా చేసి మా జీవితాలలో వెలుగు నింపారని పంచాయతీ నిధులతో మా తాండాలను అభివృద్ధి చేసుకొనుటకు మాకు అవకాశం కల్పించారని గిరిజన సోదరులు గ్రామ పంచాయతీలలో తండాలలో ఆనందంగా ర్యాలీలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్నారని 10% రిజర్వేషన్ తో గిరిజనులకు ఉద్యోగాలలో కళాశాలలో విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందనీ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని కెసిఆర్ ప్రభుత్వంలో 4300 కొత్త గ్రామ పంచాయతీలుగా చేసింది దానిలో 3100 తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం ద్వారా 13 వేల కోట్ల రూపాయల తండాలకు ఇవ్వడంతో సిసి రోడ్లు డ్రైనేజీలు , తాగునీరు కరెంట్ సమస్యలు లేకుండా చేశారు మేడారం నాగోబా జాతర్లకు నిధులు సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు

బంజారాహిల్స్ లో బంజారా భవనం ఇలా ఎన్నో సంక్షేమ పలాలు అభివృద్ధి పనులు చేశామని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ లోని గిరిజనులకు మేలు జరుగుతుందని రాబోయే ఎన్నికల్లో గిరిజనులు బిఆర్ఎస్ వెంట ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ నర్సాపూర్ అధ్యక్షులు భోగ శేఖర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు గిరిజన సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు

వెల్దుర్తి లో ప్రజా పాలన దినోత్సవం..

- జెండా ఆవిష్కరణ..

వెల్దుర్తి, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, తాహసిల్దార్ విజయలక్ష్మి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం,లో ఎంపీడీవో,పోలీస్ స్టేషన్లో ఎస్సై కరుణాకర్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పలు కార్యాలయాల్లోనూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.



ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

- కులవృత్తులను కాపాడుకోవాలని పిలుపు
- శివ్వంపేట స్వర్ణకార సంఘ సభ్యులు

శివంపేట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)



మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో గురువారం నాడు స్వర్ణకార సంఘం ఆధ్వర్యం లో విశ్వకర్మ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంఘ సభ్యులంతా భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండ సాయికిషన్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడు ప్రభాకర్ చారి, కోశాధికారి సంపత్ కుమార్ చారి, రాకేష్ చారి, సభ్యులు రవి చారి, శ్రీకాంత్ చారి, నారాయణ చారి, సాయి కృష్ణ చారి (కిట్టు) , సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొండ సాయికిషన్ , సభ్యులు మాట్లాడుతూ..సృష్టికర్త, దేవ శిల్పి అయిన విశ్వ కర్మ భగవానుడు దేవతల కోసం ఎన్నో అద్భుత నిర్మాణాలు చేశాడు. స్వర్గలోకాన్ని, ద్వారకా నగరాన్ని, లంకా నగరాన్ని, ఇంద్రప్రస్థాన్ని, పాండవుల మయసభను నిర్మించింది ఆయనే. దేవతలకు సుదర్శన చక్రం, త్రిశూలం, వజ్రాయుధం వంటి ఆయుధా లను తయారు చేసి ఇచ్చింది విశ్వకర్మ భగవా నుడే. ఆయన వారసులమైన మనం ఈ వృత్తిని కొనసాగించడం గర్వకారణం అని తెలిపారు. ఒకప్పుడు గ్రామానికి వెన్నెముకగా ఉన్న స్వర్ణ కార, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, శిల్పులు అనే పంచబ్రహ్మల కులవృత్తులు నేడు కనుమరుగై పోతున్నాయి. ఆధునికత, మిషన్ తయారీ వస్తు వులు, కార్పొరేట్ సంస్థల రాకతో చేతివృత్తులకు ఆదరణ తగ్గిపోయింది.

దీంతో మన యువత కులవృత్తిని వదిలి ఇతర పనులకు వెళ్తున్నారు. ఇది చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వాలు కు లవృత్తులను ఆదుకోవాలి. మన పిల్లలకు మన వృత్తిపై మక్కువ కలిగేలా చేయాలి. కోల్పోయిన కులవృత్తులను తిరిగి కొనసాగించాలని, మన సంస్కృతిని, మన వారసత్వాన్ని కాపాడుకోవా లని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

పోషణ మాసం అవగాహనకు కరువైన స్థలం

- ఒకవైపు సభ.. మరోవైపు పిచ్చాపాటి ముచ్చట్లు..
- సభలో జాగలేక వేరే రూమ్ లో కూర్చున్న అంగన్వాడి టీచర్లు.
- ఏర్పాట్లలో సిడిపిఓ విఫలం?

రామాయంపేట, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)




పోషణ మాసం పురస్కరించుకుని రామాయం పేట మున్సిపాలిటీ పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సమావేశం పద్ద తగినంత స్థలం లేకపోవడం తో అంగన్వాడి టీచర్లు తలో దిక్కు అన్నట్టుగా కూర్చున్నారు. ఒక గదిలో సమావేశంలో కూ ర్చున్న అంగన్వాడి టీచర్లు వక్తల ప్రసంగాలు వింటుండగా, మరోవైపు అదే అంగన్వాడి టీచర్లు మరొక రూంలో కూర్చొని పిచ్చపాటి కాలక్షేపం చేశారు. దీనికి ప్రధాన కారణం అం గన్వాడి టీచర్లది ఎంత మాత్రం కాదు. అయితే కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన సిడిపిఓ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఎదు రైందన్న గుసగుసలు వినిపించాయి. సమావేశం గది ఇరుకుగా ఉండడంతో పెద్ద సంఖ్యలో వచ్చిన టీచర్లు అందులో పట్టకపోవడంతో వా రందరికీ పక్కనే ఉన్న మరో గదిని ఏర్పాటు చేశారు. పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎ స్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి పోషణ మాసం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహా రం ఎంతో అవసరమని తెలియజేస్తూ పాల్గొన్న వారితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. అక్కడి నుంచి నేరుగా ఎంపీపీ కార్యాలయం కు చేరుకున్నారు. ప్రతి సంవత్సరం సీడీపీవో స్వరూప ఆధ్వర్యంలో "మన అంగన్‌వాడీ- మన బాధ్యత, మన ఆరోగ్యం-మన బాధ్యత" అనే నినాదంతో ఐసీడీఎస్ పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలు గతంలో ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. అయితే గురువారం నాడు ని ర్వహించిన కార్యక్రమం ఫంక్షన్ హాల్ లో కాక ఇరుకైన స్థలంలో నిర్వహించడం వల్ల ఇబ్బందు లు ఏర్పడ్డాయి.

ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికే తొలి ప్రాధాన్యత

- అభివృద్ధిలో ముందంజలో మెదక్.
- = మెదక్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు.
- ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.

మెదక్, సెప్టెంబర్,17(సిరి న్యూస్)






ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంద ని శక్తి , గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెం కటస్వామి అన్నారు.గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ ప్రజాపాలన దినో త్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాపాలన వ్యవస్థ ఆవిర్భావానికి కృషి చేసిన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులందరికీ మంత్రి జోహార్లు అర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని అన్నారు. హైదరాబా ద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాపాలనకు నాంది పలికి 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం ఈ గడ్డపై అనేక మంది త్యాగాలు చేశారని మంత్రి గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకల్లో మునిగితేలుతున్న సమయంలో హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగించారని తెలిపారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తొలి అమ రుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటం మరింత తీవ్రతర మైందన్నారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా యోధులు పోరాటంలో కీలక పాత్ర పోషించారని కొనియా డారు. బండి యాదగిరి రచించిన 'బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి' వంటి గేయాలు ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపాయని చెప్పారు. నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో 1948 సెప్టెంబర్ 17న హైదరా బాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీన మైందని మంత్రి తెలిపారు. ప్రజల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అభయహస్తం హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.10 లక్ష లకు పెంచడం ద్వారా మెదక్ జిల్లాలో 40,351 మంది పేదలు వైద్య సేవలు పొందారని మంత్రి తెలిపారు. మెదక్‌లో కొత్త మెడికల్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని, మెడికల్ కళాశాల భవనానికి రూ.180 కోట్లు, నర్సింగ్ కళాశాల భవనానికి రూ.26 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రెండు తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ను మంజూరు చేసి, వాటి నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రామాయంపేటలో 20 ఎకరాల్లో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న అధికా రులు, ప్రజాప్రతినిధులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరా వు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు అదనపు కలెక్టర్ నగేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భజన పాటలు పాడిన జగ్గారెడ్డి

- మండపంలో స్వయంగా డోలక్ వాయిస్తూ ఉత్సాహపరిచిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్
- సంగారెడ్డి రామ్‌నగర్ రామ్ మందిర్ గణపతి వేడుకల్లో సంగీత విభావరి

సంగారెడ్డి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రామ్‌నగర్‌లో ని రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ఈ వే డుకల్లో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తు లను ఎంతగానో అలరించారు. అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రె సిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో స్వయంగా డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. ఓవైపు ప్రముఖుల భక్తి గీతాలు, మరోవైపు జగ్గారెడ్డి భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శోభతో మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు ఈ సంగీత విభావరి కార్యక్రమం అత్యంత వైభవంగా, అట్టహాసంగా కొనసా గింది. ఈ భక్తి సంబరాల్లో జగ్గారెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారి కృపను పొందారు.



రామాయంపేటలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

రామాయంపేట, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)



గురువారం సెప్టెంబర్ 17వ తేదీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్క రించుకొని పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా స్వర్ణ కార సంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి మాట్లాడుతూ ఇట్టి మహోత్తర దినోత్స వం సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు అందరూ బాగుండాలని ,వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు కలిగి, అందరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు విరాట్ విశ్వకర్మ అనేది విశ్వకర్మ లేనిదే విశ్వము లేదు అనేది నానుడిని ప్రతి వ్యక్తి పుట్టినప్పటి నుండి చను వు తాలించేవరకు విశ్వకర్మ పాత్ర ఎంతో గొప్పదని, అప్పట్లో దేవ దేవత లకు సైతం ఎన్నో భవనాలు తో పాటు ఇంద్ర భవనము ,లంక నగరాలను సైతం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్మించిన ఘనత విశ్వ కర్మ భగవానుడిదన్నారు. ఇట్టి కార్య క్రమంలో రామాయంపేట పట్టణ స్వ ర్ణకార సంఘం అధ్యక్షులు కిష్టాపురం రామకృష్ణ చారి, ఉపాధ్యక్షులు పూనా రవీందర్ చారి ,ప్రధాన కార్యదర్శి శరత్ ప్రశాంత్ చారి ,కోశాధికారి మైలపరం వేణుమాధవ్ చారి, తో పాటు ఎల్బీ భాస్కర్ చారి రాయరపు నాగరాజు చారి రాయరాపు కిరణ్ చారి నక్క నరేందర్ చారి నక్క రమేష్ చారి తో పాటు పట్టణ స్వర్ణకార సంఘం మహిళ కార్యకర్తలు అలాగే సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



ఎఫ్ పి ఓ లో సభ్యత్వంతో రైతులకు మేలు ..

- పి ఎసి ఎస్ చైర్మన్ దుర్గారెడ్డి...

హత్నూర, సెప్టెంబర్ 17(సిరి న్యూస్):

రైతు ఉత్పత్తిదారుల సంస్థ లో చేరే రైతులు భవిష్యత్తులో అనేక లాభాలు పొందే అవకాశం ఉంటుందని హత్నూర పిఎసిఎ స్ చైర్మన్ దుర్గారెడ్డి అన్నారు. గురువారం నాడు మండలంలోని కొన్యాల ,గుండ్ల మాచునూర్ గ్రామాలలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి ఓ సభ్యత్వం కలిగి ఉన్న రైతుల పంట పొలాలలో మట్టి నమూనాలు సేకరించి వారికి తగు సలహాలు సూచనలు చేయను న్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎరువుల పంపిణీ సమయంలో కూడా రైతులకు ప్రాధాన్యతను ఇచ్చే అవకాశం ఉందన్నారు.ఎఫ్ పి ఓ ద్వారా చేసే వ్యాపా రాలలో వచ్చే లాభాన్ని సభ్యుల ఆమోదంతో మరింత ముందుకు పోయే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీహరి, వార్డు సభ్యులు బద్రేశ్ నాయకులు వెంకటేశం అశోక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు



విశ్వానికి ఆది గురువు విశ్వకర్మ

- హవేళి ఘణాపూర్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.

మెదక్ సెప్టెంబర్,17(సిరి న్యూస్)

హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ అంటే విశ్వాన్ని సృష్టించినవాడని విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల రామచంద్రం చారి అన్నారు.గురువారం మండలకేంద్రమైన హవేళి ఘణాపూర్ లో కాళికా మనుమయ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ సృష్టిలోని సమస్త వస్తువులు, భవనాలు, ఆయుధాలు మరియు నగరాల నిర్మాణా నికి ఆయనే మూలకారకుడన్నారు.వాస్తు శాస్త్ర పితామహుడు,యాంత్రిక విజ్ఞానానికి అధిపతి అని అన్నారు. సూర్యుని తేజస్సును తగ్గించి, ఆ వేడితో దేవతలకు శక్తివంతమైన ఆయుధాలను తయారు చేసింది విశ్వకర్మేన ని సూచించారు.శివుని త్రిశూలం, విష్ణువు సుదర్శన చక్రం, ఇంద్రుని వజ్రాయుధం, కార్తికేయుని శక్తి ఆయుధం ఆయన రూ పొందించినవేనన్నారు.రావణుని పుష్పక విమానం కూడా విశ్వకర్మ అద్భుత సృష్టిలో భాగమే అన్నారు.విశ్వకర్మ కేవలం ఆయుధా లనే కాకుండా, పురాణ కాలంలో అత్యంత వైభవంగా విరాజిల్లిన పలు దివ్య నగరాల ను నిర్మించారని సత్యయుగంలో స్వర్గలో కం, త్రేతాయుగంలో బంగారు లంక, ద్వా పరయుగంలో ద్వారక, పాండవుల కోసం ఇంద్రప్రస్థం నిర్మించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో శ్రీ కాళికా మనుమయ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి కమ్మరి ఆంజనేయులు చారి, కోశాధికారి వడ్ల ఫణిరాజు చారి, కార్యదర్శి వడ్ల రమేష్ చారి, సభ్యులు కమ్మరి బ్రహ్మం చారి, వడ్ల చంద్రయ్య చారి, కమ్మరి సుదర్శన్ చారి,వడ్ల నర్సింహా చారి, వడ్ల రాజు చారి,వడ్ల ఆంజ నేయులు చారి,కమ్మరి భోగేశ్వర్ చారి,వడ్ల నిఖిల్ చారి, కమ్మరి సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

విమోచన వేడుకల్లో భూదోపిడీపై ఫైర్!..



- ధరణి పోయినా.. భూభారం తప్పలేదా?..
- 22(ఏ)లో భూముల చేర్పు.. రైతులపై ఆర్థిక భారం అంటూ ఆరోపణ..
- భూముల పరిరక్షణకు పోరాటం తప్పదు! బీజేపీ హెచ్చరిక..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

తెలంగాణ విమోచన దినోత్సవం సంద ర్భంగా భూదోపిడీ, ప్రభుత్వ విధానాలపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. నెన్నెల్ మండల కేంద్రంలో మండల అధ్య క్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భూములపై ప్రభుత్వాల దోపిడీ! గత బీఆర్ఎ స్ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని నిర్వ హించలేదని అంగలి శేఖర్ విమర్శించారు. తెలంగాణలో భూముల ఆక్రమణలు కొన సాగుతున్నాయని, గతంలో ధరణి పేరుతో, ప్రస్తుతం భూభారతి పేరుతో రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. భూములను 22(ఏ)లో చేర్చి ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.కార్యక్రమం లో చిత్తపూర్ ఉపసర్పంచ్ తీగుళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్ల రాజేందర్,మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్ రాకూర్, గుండ్లపల్లి రాజేష్, అత్తరుపల్లి సతీష్, పెరుగు వెంకటేష్, కోనారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలలో విమోచన దినోత్సవ వేడుకలు



తూప్రాన్ సెప్టెంబర్ 17 సిరి న్యూస్

తూప్రాన్ పట్టణం లోని ప్రభుత్వ కార్యాలయాల లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆర్ డి ఓ డిఎస్పీ. మున్సిపల్ కార్యాలయాల లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను స్మరించుకున్నారు దేశభక్తి జాతీయ సమైక్యత సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ సమీకృత భవనం వద్ద ఆర్ డి ఓ బావయ్య కార్యాలయ అధికారులు డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పీ నరేందర్ గౌడ్ సిఐ వెంకట్ రాజా గౌడ్ ఎస్ఐ గంగరాజు పోలీస్ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ సమత కాశిరెడ్డి కమిషనర్ రమేష్ కుమార్ లు జాతీయ జెండాను ఎగర వేశారు కౌన్సిలర్ల బొడ్డు జోష్నా వేణు స్వప్న నాగరాజు సబితా నాగేష్ రాములు సత్యలింగం జైపాల్ నాయక్ లు పాల్గొన్నారు

మోదీ జన్మ దిన వేడుకలుదీపోత్సవం నిర్వహించిన పార్టీ శ్రేణులు



పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 17, (సిరి న్యూస్):

పెద్ద శంకరంపేట లోని 161 వ నాందేడ్ జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని గురు వారం రాత్రి ఆశీర్వాద దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం విఠల్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, బిజెపి నాయకులు మారుతి రెడ్డి, రజనీకాంత్, రాజశేఖర్, దశరథ్, సగనాకర్, పట్నం మాణిక్యం, సాయి పటేల్, కాశి, అంజి, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీల అభివృద్ధికి కేసీఆర్ హయాంలో చారిత్రాత్మక చర్యలు



- **వారి సంక్షేమం కోసం రూ.15 వేల కోట్లకు పైగా నిధుల కేటాయింపు**
- **6 శాతంగా ఉన్న రిజర్వేషన్లు 10 శాతానికి పెంపు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఎస్సీ/ఎస్టీ డిక్లరేషన్ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలి**
- **సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

సంగారెడ్డి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

గిరిజనుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక చారిత్రాత్మక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్టీలకు విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులతో పాటు మహిళా సాధికారత, రాజకీయ మరియు సామాజిక రంగాల్లో సముచిత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ నేపథ్యంలో కొండాపూర్ మండలం శివన్నగూడెం తండా, తమ్మలి భాయ్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక గిరిజనులతో కలిసి మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గిరిజనాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను సవివరంగా ప్రస్తావించారు. మాట కంటే చేతలే ముఖ్యమనే నానుడికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసింది అని చింత ప్రభాకర్ అన్నారు. ఎస్టీల సమగ్ర అభివృద్ధి కోసం ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను చట్టబద్ధం చేసి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. 202223లో రూ.13,412.63 కోట్లు, 202324లో రూ.15,232.62 కోట్లు కేటాయించినట్లు వివరించారు. గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, ఇతర రంగాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో బంజరు, పోడు భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు 'గిరి వికాసం' పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశామని చింత ప్రభాకర్ తెలిపారు. 2022 డిసెంబర్ నాటికి 19,698 మంది ఎస్టీ రైతులకు చెందిన 56,613 ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. పొలం పండితే పల్లె పండుతుంది.. రైతు బాగుంటే కుటుంబం బాగుంటుంది అనే లక్ష్యంతో గిరిజన రైతుల వ్యవసాయానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించిందని అన్నారు. అలాగే, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ఐఐటీనీట్ కోచింగ్, స్టార్స్ కార్యక్రమం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అమలు చేశామని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజన విద్యార్థుల కోసం ఏకంగా 71 ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

పెద్దలోడి పాఠశాలలో అస్వస్థత ఘటన.. అధికారుల పరిశీలన

- **బిర్యానీ తిన్న విద్యార్థులకు కడుపునొప్పి..**
- **31 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుడికి చికిత్స**
- **సదాశివపేట, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలింపు**



మునిపల్లి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

మునిపల్లి మండలం పెద్దలోడి ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయుడు అస్వస్థతకు గురైన ఘటన కలకలం రేపింది. మండల విద్యాధికారి భీంసింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం వండిన బిర్యానీని గురువారం తినడంతో అది వికటించినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని, దీంతో కొంతమంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని వివరించారు. బిర్యానీ తిన్న అనంతరం అస్వస్థతకు గురైన 31 మంది విద్యార్థులతో పాటు సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశంను సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొంతమంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుడు వెంకటేశంను మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉపాధ్యాయుడు వెంకటేశం కుటుంబంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో తయారైన బిర్యానీని గురువారం ఉదయం పాఠశాలకు తీసుకొచ్చినట్లు సమాచారం. ఉదయం 11 గంటల సమయంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు బిర్యానీ తిన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం కూడా పాఠశాలకు చేరుకుంది. కొద్ది సేపటికే అస్వస్థత లక్షణాలు కనిపించడంతో పాఠశాల సిబ్బంది అప్రమత్తమై వారిని ఆసుపత్రులకు తరలించారు. ఘటన విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురై సదాశివపేట, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకున్నారు. మంత్రి దామోదర రాజ నర్సింహ వైద్యాధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నట్లు అధికారులు తెలిపారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. డీఈఓ రోహిణి, మండల విద్యాధికారి భీంసింగ్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ అంజయ్య తదితరులు ఆసుపత్రులను సందర్శించి వైద్యులను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

ఎల్‌నినో ప్రభావం ఉన్నా గణేష్ ఉత్సవాల కోసం
రూ. 16.54 కోట్ల ఉచిత విద్యుత్

- **వినాయక ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలకు పూర్తిగా ఉచిత విద్యుత్ సరఫరా**
- **గత ఏడాదితో పోలిస్తే పెరిగిన మండపాలు, విద్యుత్ వినియోగం**
- **ఎనర్జీ, ఫిక్స్‌డ్ ఛార్జీలు కలిపి రూ.16.54 కోట్ల ప్రభుత్వ వ్యయం**
- **టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్**



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక నిర్ణయం తీసుకుందని టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు పూర్తిగా ఉచిత విద్యుత్ సరఫరా అందించేందుకు సెప్టెంబర్ 14 నుండి సెప్టెంబర్ 25 వరకు జరిగే ఉత్సవాలు, నిమజ్జనోత్సవాల సందర్భంగా ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ కనెక్షన్లు, వినియోగ ఛార్జీలు, స్థిర చార్జీలను ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని స్పష్టం చేశారు. పండుగల నిర్వహణలో ఎలాంటి ఆటంకం కలగకుండా వ్యవసాయ, గృహ, పారిశ్రామిక రంగాలతో పాటు పండుగ అవసరాలకు కూడా నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు.

ఈ ఏడాది నమోదైన మండపాలు..

టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు 'సాస' యాప్ ద్వారా నమోదు చేసిన వివరాల ప్రకారం.. సంస్థ పరిధిలో మొత్తం 47,854 వినాయక మండపాలు నమోదయ్యాయి. వీటికి కలిపి 1,04,626 కిలోవాట్ల (104.62 మెగావాట్ల) కనెక్టెడ్ లోడ్ నమోదైంది. భవిష్యత్తులో మండపాల సంఖ్యతో పాటు వ్యయం కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ మండపాలకు ఉచితంగా సరఫరా చేయనున్న నాణ్యమైన విద్యుత్‌కు సంబంధించిన ఎనర్జీ, స్థిర ఛార్జీలు అన్నీ కలిపి సుమారు రూ.16.54 కోట్లు ప్రభుత్వంపై భారం పడనున్నట్లు అంచనా వేయబడింది.

ప్రత్యేక భద్రతా చర్యలు: సీఎండీ విజ్ఞప్తి

వినాయక ఉత్సవాలు, నిమజ్జనోత్సవాల కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. అన్ని సర్కిళ్లలో ఇంజినీర్లు, సిబ్బంది 24 గంటలపాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. మండపాల వద్ద విద్యుత్ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రజల పండుగలను ప్రజలతో కలిసి జరుపుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తోందని, భక్తులు తగు భద్రతా సూచనలు పాటిస్తూ పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలని సీఎండీ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.

గత ఏడాదితో పోలిక..

2025-26: 47,649 మండపాలు, 98.62 మెగావాట్ల కనెక్టెడ్ లోడ్, రూ.15.59 కోట్ల వ్యయం.

2026-27: 47,854 మండపాలు, 104.62 మెగావాట్ల కనెక్టెడ్ లోడ్, రూ.16.54 కోట్ల వ్యయం.

ఎత్తుల వారీగా మండపాల వివరాలు

7 అడుగుల లోపు మండపాలు: 20,293

7 నుండి 14 అడుగుల మధ్య: 24,908

14 నుండి 20 అడుగుల మధ్య: 2,043

20 అడుగులకు పైబడిన మండపాలు: 610

ఇది ప్రజా చైతన్యాన్ని రగిలించిన నేల

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 17కు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా అప్పటి హైదరాబాద్ రాష్ట్రం నిజాం పాలనలోనే కొనసాగిందని చెప్పారు. తెలంగాణతోపాటు నేటి మహారాష్ట్ర కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలు కూడా హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉండేవి.. నిజాం పాలనలో హైదరాబాద్ పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో పురోగతి సాధించింది.. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేత తీవ్రంగా ఉండేది అని తెలిపారు. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయని, దేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని చెప్పారు. ఆంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు జరిగాయని, మరోవైపు రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా, భూమిభుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటం ఉద్ధృతమైందని, రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, అనభేరి ప్రభాకర్‌రావు, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వంటి ఎందరో యోధులు ఈ పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, పోరాటాల నేపథ్యంలో అనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టగా ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారని గుర్తు చేశారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైందని, అది నిజాం పాలకుల అధికారం ముగిసిన రోజు మాత్రమే కాదు.. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం అని అన్నారు. అందుకే సెప్టెంబర్ 17ను మనం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆ చరిత్ర మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది. పాలనలో ప్రజలే కేంద్రంగా ఉండాలి.. ప్రజల ఆశలు, ఆకాంక్షలే ప్రభుత్వ నిర్ణయాలకు ప్రామాణికం కావాలి. అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజా పాలన కొనసాగిస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పారు. తెలంగాణ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలతో మాత్రమే కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికం అని, అభివృద్ధి అంకెల్లో మాత్రమే కాక ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎసఎల్‌బీసీతోపాటు ఇతర పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతునామన్నారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి.. ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి.. అందుకే కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

బీసీలకు 42 శాతం

రిజర్వేషన్లకు బిల్లు రూపొందించాం

సామాజిక అంతరాలను తగ్గించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను శాస్త్రీయంగా చేపట్టామని, ఆ సర్వే ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించామని చెప్పారు. ఫిబ్రవరి 4ను ఏటా 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే'గా జరుపుకుంటున్నామని, సామాజిక న్యాయం అంటే నినాదం కాదు.. వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడం.. అవకాశాలు తక్కువగా దక్కిన వారికి మరిన్ని అవకాశాలు కల్పించడం.. అప్పుడే సమాజం సమానంగా ముందుకు సాగుతుందని అన్నారు.

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 స్థానం ప్రత్యేకం

మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యం కోసం ఎన్నో త్యాగాలు జరిగాయని, ఆ విలువలను ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో ప్రతిబింబించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వినియోగదారులతో, సహోద్యోగులతో నిజాయితీ, బాధ్యతాయుత ధోరణితో వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. టీజీఎస్పీడీసీఎల్ లోగోలోని సత్యమేవ జయతే అనే సందేశాన్ని ప్రతి ఉద్యోగి ఆచరణలో పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ మరియు సురక్షిత విద్యుత్ సేవలు అందించడమే టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా సంస్థ ఆధునిక సాంకేతికత, డిజిటల్ సేవలు మరియు వినియోగదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు, డైరెక్టర్ (కమర్షియల్) చక్రపాణి, ఎస్ఈ (సివిల్) రవికాంత్ రెడ్డి, ఏడీఈ ఉజ్జనప్ప, ఏడీఈ కరణ్ రెడ్డి, ఏఈ రజనీకాంత్, ఏఈ కార్తీక్, ఇతర ఉన్నతాధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ స్థాయిలో నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది అందరికీ సీఎండీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పేదల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో కొన్ని గ్రామాల్లో భూములను సేకరించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ భూములు అన్యాక్రాంతమై కొందరి అధీనంలోకి వెళ్లాయని మంత్రి ఆరోపించారు. ఆ భూములను గుర్తించి అన్యాక్రాంతం నుంచి విడిపించి అర్హులైన పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. ఈ మేరకు ఆయా భూములను గుర్తించి వివరాలను పరిశీలించి, అర్హులైన పేదలకు కేటాయించేలా ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వడం కేవలం ప్రభుత్వ పథకం కాదు.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో జీవించే హక్కును కల్పించే బాధ్యత అని అన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

సిరి

People's Voice వార్తపత్రిక

శుక్రవారం
సెప్టెంబర్-18-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 250

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5

తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర
యువ తరానికి అవసరమే



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోన్నతమైనది. నిజాం పాలనలో జమీందారులు, భూస్వాములు చేసిన దోపిడీ, పీడన, హత్యలు, మహిళలపై జరిగిన లైంగిక దాడులకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం సాగింది. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములు రైతాంగంపై చేసిన అకృత్యాలకు వ్యతిరేకంగా గడీల నుంచి దొరలను, భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర ప్రజలది. రైతాంగ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు నిజాం అనుసరించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.

3



చెరువుల్లో నీరేది!

వినాయక నిమజ్జనం ఎక్కడ?

- వర్షాభావంతో నిండని చెరువులు.. భారీ విగ్రహాలు సిద్ధం
- నిమజ్జనానికి తప్పని తిప్పలు
- నీటి లభ్యతపై మండపాల నిర్వాహకుల్లో ఆందోళన

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)

వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసినప్పటికీ, నిమజ్జన సమయం దగ్గరపడుతున్న కొద్దీ కొత్త సమస్య ఎదురవుతోంది. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో చెరువుల్లోకి సమృద్ధిగా నీరు చేరకపోవడం వినాయక నిమజ్జనాలకు ఇబ్బందికరంగా మారుతోంది. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథులను చెరువుల్లో నిమజ్జనం చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో నీటి లభ్యతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

2







ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్న
మున్సిపల్ కమిషనర్?

5వ వార్డులో రోడ్డు స్థలం ఆక్రమణపై మూడు నెలలుగా చర్యలు శూన్యం

- ప్రజా రహదారిపై కాంపౌండ్ వాల్ నిర్మాణం
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- కలెక్టర్ జోక్యం చేసుకుని ఆక్రమణలపై విచారణ జరపాలని పట్టణ ప్రజల డిమాండ్

5



'ఎపిటోరియా' కార్మికుల
ప్రాణాలు గాల్లో!

అరబిందో ఎపిటోరియాలో ప్లాంట్‌లో మరో ప్రమాదం

- 'బి' బ్లాక్‌లో పేలిన స్పాట్లర్.. కార్మికుడికి గాయాలు
- నాగార్జున అనే ఉద్యోగికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- కేవలం స్వల్ప గాయాలేనంటూ తేలిగ్గా మాట్లాడిన మేనేజర్
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా మారిన భద్రతా ప్రమాణాలు శూన్యం
- ప్రశ్నించే కార్మిక సంఘాలు లేకపోవడంతోనే యాజమాన్య నిర్లక్ష్యం

4

భద్రతా లోపాలు, కార్మిక హక్కుల ఉల్లంఘనలతో నిత్యం వివాదాల్లో నిలుస్తున్న 'అరబిందో ఎపిటోరియా' ఫార్మా కంపెనీలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. కంపెనీలోని 'బి' బ్లాక్ విభాగంలో అనుకోని రీతిలో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. అక్కడ కార్యకలాపాలు సాగుతున్న సమయంలో యంత్రానికి సంబంధించిన స్పాట్లర్‌లో ఊహించని విధంగా ప్రెజర్ బిల్డప్ ఏర్పడింది. ఆ ఒత్తిడిని తట్టుకోలేక పరికరం ఒక్కసారిగా పేలిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ప్రమాద తీవ్రతకు సమీపంలోని కార్మికులు ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీశారు.

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:



చెరువుల్లో నీరేది! వినాయక నిమజ్జనం ఎక్కడ?



వర్షాభావంతో నిండని చెరువులు.. నిమజ్జనానికి తప్పని తిప్పలు
భారీ విగ్రహాలు సిద్ధం.. నీటి లభ్యతపై మండపాల నిర్వాహకుల్లో ఆందోళన

గుమ్మడిదల, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):
వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసినప్పటికీ, నిమజ్జన సమయం దగ్గరపడుతున్న కొద్దీ కొత్త సమస్య ఎదురవుతోంది. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో చెరువుల్లోకి సమృద్ధిగా నీరు చేరకపోవడం వినాయక నిమజ్జనాలకు ఇబ్బందికరంగా మారుతోంది. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథులను చెరువుల్లో నిమజ్జనం చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో నీటి లభ్యతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



గుమ్మడిదల పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో పలు చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదు. సాధారణంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం మండపాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీరు భారీ వినాయక విగ్రహాల నిమజ్జనానికి సరిపోతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది.

భారీ విగ్రహాలు.. తక్కువ నీరు

గుమ్మడిదల మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈసారి మండపాల నిర్వాహకులు భారీ ఎత్తులో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే నిమజ్జన ఘట్టానికి వచ్చేసరికి చెరువుల్లో నీరు తక్కువగా ఉండటంతో నిర్వాహకుల్లో ఆందోళన మొదలైంది. భారీ విగ్రహాలను తక్కువ నీటిలో నిమజ్జనం చేస్తే అవి పూర్తిస్థాయిలో నీటిలో మునిగే పరిస్థితి ఉండకపోవచ్చని నిర్వాహకులు చెబుతున్నారు. విగ్రహాలను నీటిలోకి తీసుకెళ్లడం, నిమజ్జనం చేయడం, అనంతరం అవశేషాలను తొలగించడం వంటి అంశాల్లోనూ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో నిమజ్జనానికి అనువైన చెరువు ఏది? అక్కడ నీటి పరిస్థితి ఎలా ఉంది? అనే విషయాలపై నిర్వాహకులు చర్చించుకుంటున్నారు.

వరుణుడి కరుణపైనే ఆశలు

వినాయక నిమజ్జనానికి సమయం దగ్గరపడుతున్నా చెరువుల్లో నీరు లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎలా చేయాలన్నదానిపై స్పష్టత లేకపోవడం నిర్వాహకులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఒకవైపు భారీ విగ్రహాలు సిద్ధంగా ఉండగా మరోవైపు వాటిని నిమజ్జనం చేసేందుకు తగినంత నీరు లేకపోవడం ఉత్సవాల నిర్వహణకు సవాలుగా మారుతోంది. నిమజ్జనం నాటికైనా వరుణదేవుడు కరుణించి వర్షం కురిపిస్తే చెరువుల్లోకి కొంతైనా నీరు చేరుతుందన్న ఆశతో మండపాల నిర్వాహకులు, భక్తులు ఎదురుచూస్తున్నారు. లంబోదరుడి నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా సాగాలని కోరుకుంటూ, వరుణుడు కరుణించాలని భక్తులు వేడుకుంటున్నారు. వర్షాలు కురిసి చెరువులు నిండితే నిమజ్జన సమస్య కొంతమేర పరిష్కారమవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. లేదంటే భారీ విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. నిమజ్జనానికి ముందుగానే సంబంధిత అధికారులు చెరువుల్లో నీటి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని మండపాల నిర్వాహకులు కోరుతున్నారు.





తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర

యువ తరానికి అవసరమే

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోన్నతమైనది. నిజాం పాలనలో జమీందారులు, భూస్వాములు చేసిన దోపిడీ, పీడన, హత్యలు, మహిళలపై జరిగిన లైంగిక దాడులకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం సాగింది. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములు రైతాంగంపై చేసిన అకృత్యాలకు వ్యతిరేకంగా గడీల నుంచి దొరలను, భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర ప్రజలది. రైతాంగ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు నిజాం అనుసరించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. గ్రామాల్లో ప్రశ్నించే స్వేచ్ఛ లేదు. పగలంతా కష్టపడిన బతుకుపైనే హక్కు లేని రోజులవి. వెట్టి చాకిరీ సంకెళ్లతో మగ్గుతున్న తెలంగాణ పల్లెలు ఒక్కసారిగా తిరగబడ్డాయి. ప్రాణాలు పోతాయని తెలిసినా వెనక్కి తగ్గేది లేదంటూ, దున్నేవాడికే భూమి అంటూ నినాదం ఇచ్చారు. సాయుధ పోరాటం 1946 నుంచి ప్రారంభమైన పోరాటం. 1951 వరకు సాగిన రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచి, నిజాం సైన్యానికి, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం తర్వాత, భూస్వాముల దాడిలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య. ఆయన అమరత్వం తర్వాత ఈ పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంగా మరింత రూపాన్ని సంతరించుకుంది. మన భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. కానీ ఆనాటి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రజలకు మాత్రం వెంటనే స్వాతంత్ర్యం రాలేదు. 13 నెలల పాటు ప్రజలు పోరాటం చేశారు. దాదాపు పది లక్షల ఎకరాల భూమిని ఆనాటి కమ్యూనిస్టులు పంపిణీ చేశారు. ఈ పోరాటంలో సుమారు 3,000 మంది చనిపోయారు. క్యాంపులు, గ్రామాల్లో పెట్టి పచ్చి బరియలతో చర్మం వచ్చేంతవరకు కొట్టేవారు. చర్మం కింద కారంపొడి చల్లి మరీ కొట్టినారు.

1921లో ఆంధ్ర మహాసభ..

ఆంధ్ర మహాసభను 1921లో ఏర్పాటు చేశారు. రవి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ఏర్పాట్లలో ముఖ్యులు. దోపిడీ పనులను తగ్గించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఆంధ్ర మహాసభ ముఖ్య ఉద్దేశం మేధావులు మాత్రమే కాదు, ప్రజలు కూడా ప్రశ్నించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. లైబ్రరీలు, పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రాత్రి సమయంలో లాంతరు పట్టుకొని ప్రజలకు రాత్రి బడులు చెప్పినారు. మాక్సిమ్ గోర్కీ లాంటి వారి నవలలు కూడా ప్రజలు చదివేలా చేసి చైతన్యవంతులను చేశారు. ఆనాడు 1917లో రష్యాలో విప్లవం వచ్చిన తర్వాత దాని పరిణామాలు తెలంగాణ సాయుధ పోరాటంపై కూడా ప్రభావం చూపాయి. సాయుధ పోరాటంలో పాల్గొన్నవారు హక్కుల కోసం పోరాటంతో పాటు, కమ్యూనిస్టులు నేర్పిన రాత్రి బడుల ద్వారా కొన్ని పండల పాటలు, నాటకాలు వేయడం, సాహిత్యాన్ని కూడా పెంచుకున్నారు. వరి నాట్ల దగ్గర ఆనాడు మహిళలందరూ పాటలు పాడుతూ పనులు చేసేవారు. అలా వాళ్లు చైతన్యం కావడం జరిగింది. మహిళల్లో చాలా తెగువ కూడా ఉండేది.

మరో జలియన్‌వాలాబాగ్..

గ్రామాల్లో శిస్తు వసూలు చేయడం, దానికి వ్యతిరేకంగా పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు. అసలు ఎంత తీసుకున్నారు శిస్తు? రాజు దగ్గర జమీందారు ఉండేవాడు. శిస్తుతో ప్రజలు ఇబ్బందులు పడినారు. మాగాణికి రెండు రూపాయలు, బాగత్‌కు రూపాయి 50 పైసలు, మెట్టకు రూపాయి 25 పైసలు ఇలా శిస్తు కట్టడానికి ప్రజల దగ్గర డబ్బు లేక ఇబ్బందులు పడ్డారు. సరిగ్గా వ్యవసాయంలో పంటలు పండక ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి వాళ్ల సంఘం పెట్టి కూలి కూడా పెంచారు. పోరాటం ఉన్న క్రమంలో వీరా బైరాన్‌పల్లి గ్రామంలో సుమారు 100 మందిని బట్టలు లేకుండా బతుకమ్మ ఆడించి, చిన్నా పెద్దా తేడా లేకుండా చెట్టుకు కట్టేసి చంపివేశారు. ఇది మరొక జలియన్‌వాలాబాగ్‌గా కూడా పిలుస్తారు.

పోలీస్ యాక్షన్ చేపట్టడంతో..


పోరాటం జరుగుతున్న సమయంలో సుమారు 3,000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్య కమిటీలు వేశారు. ఆ గ్రామాల్లో సమిష్టి వ్యవసాయం చేసుకునేవారు. వ్యవసాయ పనులు గ్రామంలోనే కలిసి చేసుకునేవారు. ఇలాంటి గ్రామాల్లో వివక్ష గాని, అసమానతలు గాని లేవు. కులం లేదు, మతం లేదు. ఆ గ్రామాల్లో కులాంతర, మతాంతర వివాహాలు కూడా గ్రామ స్వరాజ్య కమిటీలు వేసి గ్రామాల్లో జరిగాయి. గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేవారు. బంతి భోజనాలు చేశారు. ఈ గ్రామాల్లో. 1948 సెప్టెంబర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో భారత సైన్యం 'పోలీస్ యాక్షన్' చేపట్టడంతో నిజాం పాలన ముగిసి, నిజాం సైన్యం లొంగిపోయింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. అయితే భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన రైతాంగ పోరాటం వెంటనే ఆగలేదు. కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా ఉద్యమం కొనసాగి, 1951లో సాయుధ పోరాటాన్ని విరమించడంతో ఈ మహత్తర పోరాటం ముగిసింది.

ఎర్రజెండా ద్వారానే..

ఈ మధ్యకాలంలో సారంపల్లి మల్లారెడ్డి సంతాప సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల భూమిని పంపిణీ చేశారని, ఉపాధి హామీ చట్టం తీసుకురావడంలో కూడా ఎర్రజెండా ఉద్యమం పాత్ర ఉందని, పేదవాడికి న్యాయం జరుగుతుందంటే అది ఎర్రజెండా ద్వారానే అని కూడా అన్నారు. మొన్నటి వరకు జేఎన్‌జీ ఉద్యమం, నీట్ పరీక్ష నిర్వహణ వల్ల అనేకమంది ఇబ్బందులు పడితే, జంతర్ మంతర్ వద్ద వామపక్ష పార్టీలు శాంతియుతంగా నిరాహార దీక్ష చేసి నిరసన తెలిపాయి. దేశవ్యాప్తంగా రైతులు, మేధావులు అందరూ కలిసి కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలనే డిమాండ్‌తో ఉద్యమాలు చేసి విజయం సాధించారు. నేటి యువతకు ఉద్యమం కూడా ఆదర్శం. ఇప్పుడున్న యువతకు పోరాట వారసత్వం తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులు కూడా ఇది తెలంగాణ సాయుధ పోరాట గడ్డ అని, ఇక్కడ మతోన్మాద శక్తుల ఆటలు సాగనివ్వమని తమ ప్రసంగాల్లో ఘాటుగా విమర్శలు చేస్తారు. కానీ బీజేపీ మాత్రం తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ-ముస్లిం కొట్లాటగా చిత్రీకరించి లాభపడాలని ప్రతిసారి అనుకుంటుంది. కానీ తెలంగాణ ముమ్మాటికి విలీన పోరాటం మాత్రమే. మతోన్మాద శక్తుల ఆటలు ఈ తెలంగాణ గడ్డపై సాగనివ్వం.



వ్యాసకర్త
రెడ్డమైన అరవింద్
9533687400



‘ఎపిటోరియా’ కార్మికుల ప్రాణాలు గాల్లో!

అరబిందో ఎపిటోరియాలో ప్లాంట్‌లో మరో ప్రమాదం

- ‘బి’ బ్లాక్‌లో పేలిన స్పాట్లర్.. కార్మికుడికి గాయాలు
- బయటకు పరుగులు తీసిన కార్మికులు
- నాగార్జున అనే ఉద్యోగికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- కేవలం స్వల్ప గాయాలేనంటూ తేలిగ్గా మాట్లాడిన మేనేజర్
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా మారిన భద్రతా ప్రమాణాలు శూన్యం
- ప్రశ్నించే కార్మిక సంఘాలు లేకపోవడంతోనే యాజమాన్య నిర్లక్ష్యం
- ప్రమాదాల సమాచారాన్ని బయటకు రాకుండా తొక్కి పెట్టే కుట్రలు
- రసాయనాల నడుమ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని కార్మికుల పనులు
- ఫ్యాక్టరీల తనిఖీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టాలని డిమాండ్

భద్రతా లోపాలు, కార్మిక హక్కుల ఉల్లంఘనలతో నిత్యం వివాదాల్లో నిలుస్తున్న ‘అరబిందో ఎపిటోరియా’ ఫార్మా కంపెనీలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. కంపెనీలోని ‘బి’ బ్లాక్ విభాగంలో అనుకోని రీతిలో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. అక్కడ కార్యకలాపాలు సాగుతున్న సమయంలో యంత్రానికి సంబంధించిన స్పాట్లర్‌లో ఊహించని విధంగా ప్రెజర్ బిల్డప్ ఏర్పడింది. ఆ ఒత్తిడిని తట్టుకోలేక పరికరం ఒక్కసారిగా పేలిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ప్రమాద తీవ్రతకు సమీపంలోని కార్మికులు ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీశారు.

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:

ఉద్యోగి నాగార్జునకు గాయాలు

ఈ ఆకస్మిక పేలుడు ధాటికి అక్కడే విధుల్లో నిమగ్నమై ఉన్న కంపెనీ ఉద్యోగి నాగార్జున గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలంలో ఉన్న తోటి కార్మికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గాయాలతో ఉన్న నాగార్జునను వెంటనే అక్కడి నుంచి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఆసుపత్రికి చేర్చారు. రసాయన పరిశ్రమల్లో ప్రెజర్ నియంత్రణ వ్యవస్థలు ఎంత పకడ్బందీగా ఉండాలో తెలిసినప్పటికీ.. నిర్వహణ లోపం వల్లే ఈ బ్లాస్ట్ జరిగిందని తోటి కార్మికులు చెబుతున్నారు.

అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి

ఒకవైపు కార్మికుల ప్రాణాలకు కనీస రక్షణ కల్పించకుండా, మరోవైపు పరికరాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను గాలికొదిలేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్న అరబిందో ఎపిటోరియా తీరుపై కార్మిక వర్గాలు భగ్గుమంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఫ్యాక్టరీల తనిఖీ అధికారులు, కార్మిక శాఖ ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి తక్షణమే కంపెనీలోని ‘బి’ బ్లాక్‌ను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. స్పాట్లర్ పేలుడుకు దారితీసిన సాంకేతిక కారణాలు ఏమిటో నిగ్గుతేల్చాలని, గాయపడిన ఉద్యోగి నాగార్జునకు మెరుగైన కార్పొరేట్ వైద్యంతో పాటు పరిహారం అందించేలా చూడాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కఠినమైన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ప్రశ్నించే యూనియన్లు లేకపోవడమే యాజమాన్యానికి ధీమా

అరబిందో ఎపిటోరియాలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అనేక బ్లాకుల్లో విషవాయువుల లీకేజీలు, రియాక్టర్లు, ప్రెజర్ బ్లాస్ట్‌లు జరిగి ఎందరో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం, క్షతగాత్రులు కావడం జరిగింది. కంపెనీలో కార్మిక సంఘాలు లేకుండా యాజమాన్యం అణచివేయడం వల్లే ఇలాంటి నిర్లక్ష్యం రాజ్యమేలుతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. లోపల జరుగుతున్న లోపాలను, ప్రమాదాలను నిలదీసే దిక్కు లేకపోవడంతో చిన్నపాటి ప్రమాదాలుగా చిత్రీకరించి పోలీసులకు, లేబర్ విభాగానికి సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

స్వల్ప గాయాలేనంటూ మేనేజర్ శోభన్ బాబు దాటవేత

‘బి’ బ్లాక్‌లో జరిగిన ప్రమాదం, కార్మికుడు గాయపడిన వ్యవహారంపై ఫ్యాక్టరీ మేనేజర్ శోభన్ బాబును వివరణ కోరగా, ఆయన ఈ సంఘటనను చాలా సాధారణ విషయంగా కొట్టిపారేసే ప్రయత్నం చేశారు. ప్రమాదం జరిగిన మాట వాస్తవమేనని అంగీకరిస్తూనే.. ఉద్యోగి నాగార్జునకు కేవలం స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయని తేలిగ్గా మాట్లాడారు. ప్రస్తుతం అతనికి చికిత్స చేయిస్తున్నామని, పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదంటూ చేతులు దులుపుకునే ధోరణిలో స్పందించారు.



ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్న మున్సిపల్ కమిషనర్?



- ఫిర్యాదు చేసిన పౌరులకు కమిషనర్ రవీందర్ దురుసు సమాధానం?
- ప్రజా రహదారిపై కాంపౌండ్ వాల్ నిర్మాణం
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- ముదిరాజ్, యాదవ సంఘాల ఫిర్యాదులకూ స్పందన కరువు
- రోడ్డు ఆక్రమణతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు
- అధికారుల మౌనంపై అనుమానాలు
- కలెక్టర్ జోక్యం చేసుకుని ఆక్రమణలపై విచారణ జరపాలని పట్టణ ప్రజల డిమాండ్

5వ వార్డులో రోడ్డు స్థలం ఆక్రమణపై మూడు నెలలుగా చర్యలు శూన్యం



రామాయంపేట, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) ప్రజల రక్షణకు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు బాధ్యులుగా ఉండాల్సిన అధికారులే ఆక్రమణదారులకు అండగా ఉన్నారా? ప్రభుత్వ భూములను, ఆస్తులను కబ్జా చేస్తే రక్షించాల్సిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదా? ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రభుత్వం పదే పదే చెబుతున్న కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా అట్టి భూములు, రహదారులు అన్యాక్రాంత మవుతున్నాయి. సరిగ్గా అదే కోవలో ఒక రహదారి నిలవడం రామాయంపేట మున్సిపాలిటీలో తీవ్ర కలకలం రేపుతోంది. పట్టణంలోని 5వ వార్డులో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఇష్టానుసారంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నా, మున్సిపల్ యంత్రాంగం నిద్రపోతున్న తీరు అధికారుల అనైతికతకు అద్దం పడుతోంది. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన రహదారిని కొందరి స్వార్థం కోసం కబ్జా చేస్తుంటే, ఫిర్యాదు చేయడానికి వెళ్లిన పౌరులపై కమిషనర్ ఏకంగా "ఏం చేసుకుంటావో చేసుకో.. ఎక్కడికి వెళ్తావో వెళ్లు" కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మళ్లీ నా దగ్గరకు రావాల్సిందే.... అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడటం ఆయన అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన స్థానంలో ఉన్న ఒక అధికారి ఇంతటి దురుసుగా వ్యవహరించడం మున్సిపల్ చరిత్రలోనే సిగ్గుచేటైన విషయమని పలువురు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారని సుమారు గత మూడు నెలల క్రితం ముదిరాజ్ సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కమిషనర్పై ఉన్నప్పటికీ, ఆయన మౌనం వహించడం వెనుక మతలబు ఏమిటో వారికే తెలియాలి. క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, అక్రమ నిర్మాణాన్ని నివారించకుండా కమిషనర్ నేరుగా కబ్జాదారులకు కొమ్ముకాయడం చూస్తుంటే వ్యవస్థ ఎంతలా భ్రష్టపడిందో అర్థమవుతోంది. ప్రజల రాకపోకలను అడ్డుకుంటూ, రోడ్డును కుదించేస్తున్న ఈ కబ్జాపర్వానికి మున్సిపల్ అధికారులే పూర్తి బాధ్యత వహించాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఈ దురుసు కమిషనర్ వ్యవహారశైలిపై మరియు రామాయంపేట 5వ వార్డులో జరుగుతున్న రోడ్డు ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలి. బాధ్యత మరిచి ప్రవర్తించిన కమిషనర్పై తక్షణమే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ నిర్మాణాన్ని నేలకూల్చి ప్రజా ఆస్తులను కాపాడాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వారం రోజుల్లో కూల్చేస్తాం : రామాయంపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ వెల్లడి

రామాయంపేట పట్టణంలోని 5వ వార్డులో రహదారి కబ్జా విషయం గురించి స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీందర్ ను వివరణ కోరగా, ఈ విషయంలో తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు, అయితే ప్రహరీ గోడ నిర్మాణం గురించి వివరాలు తెలుసుకోవడానికి సిబ్బందిని పంపించినట్లు తెలిపారు, ఒకవేళ అక్రమ కట్టడం అని తేలితే వారం రోజుల్లో అట్టి గోడను కూల్చివేస్తామని తెలిపారు.



